

# విభారె తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 21-10-2022 సంపుటి : 04 సంచిక : 55 పేజీలు : 4 వెల : రూ 3-00


వైసిపిపై ఎదురుదాడితో రాజకీయలబ్ధికి ప్లాన్
అన్ని పార్టీల్లోనూ ఎన్నికల మేనియా

# ఎపిలో సెగపుట్టిస్తున్న రాజకీయ వేడి





విజయవాడ,అక్టోబర్20: ఎపిలో రాజకీయ వేడి సెగపుట్టిస్తోంది. ఓ వైపు చంద్రబాబు అప్పుడే ఎన్నికల రంగంలోకి దిగగా, వైకాపా కూడా ఎన్నికలే లక్ష్యంగా రాజకీయ కార్యాచరణతో సాగుతోంది. జనసేనాని పవన్ కళ్యాణ్ ఒకవైపు, లెఫ్ట్ పార్టీలు మరోవైపు ఇప్పటికే రంగంలోకి దిగాయి. ఇక వైకాపా గడపగడపకు అంటూ పోరాటాన్ని ఉధృతం చేస్తోంది.దీంతో చంద్రబాబు లక్ష్యంగా వైకాపా పోరు ఉధృతం చేయబోతోంది. ఈ దశలో లెఫ్ట్ పార్టీలు వరుసగా మీటింగ్‌లతో అఖిలపక్ష భేటీలు నిర్వహిస్తున్నాయి. అందిర లక్ష్యం ఇప్పుడు జగన్‌ను గద్దె దింపడమే కావడంతో ఎవరు ఏ మేరకు రాణిస్తారన్నది ఎన్నికల తరవాత తేలనుంది. మోడీ, జగన్ గత సార్వత్రిక ఎన్నికలో ఇచ్చిన హామీలు నమ్మి వారిని అందలమెక్కించిన ప్రజలకు నిరాశే మిగిల్చారని ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం టిడిపి మాత్రం తాను అధికారంలోకి రావడమే పరిష్కారం అని ప్రకటిస్తోంది. తమకే పరిస్తితులు అనుకూలంగా ఉన్నాయని, అధికార వైసిపిని ప్రజలు నమ్మడం లేదన్న ప్రచారాన్ని ఉధృతం చేస్తోంది. మరోవైపు ప్రభుత్వ కక్షసాధింపు చర్యలతో టిడిపికి అనుకూలంగా వాతావరణం ఏర్పడుతోంది. ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని తపిస్తున్న టిడిపికి అమరావతి రైతుల యాత్ర సానుకూల పరిణామంగా మారనుంది. ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉంది. ఈ లోగా ప్రభుత్వంపై ఎంతో కొంత వ్యతిరేకత పెరుగుతుంది తప్ప..తగ్గదు. ఏ లెక్కన చూసుకున్నా టిడిపికి వచ్చే ఎన్నికల్లో అనుకూల వాతావరణం ఉన్నట్లు స్పష్టం అవుతోందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత అనుకూల పరిస్థితులను వైసీపీ తనకు అనుకూలంగా ఏ మేరకు మార్చుకుంటుందో వేచిచూడడాల్సిందే. జగన్మోహహన్ రెడ్డి ప్రస్తుతం ఏపీలో బటన్ నొక్కి డబ్బులు వేసే పనిలో ఉన్న విషయం



తెలిసిందే. పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తున్న చంద్రబాబు ఆయన టీమ్ వైకాపాపై బురదజల్లి దానిని అడ్రస్ లేకుండా చేయాలని చూస్తున్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు దాటినా పెద్ద హామీలు అమలు చేయడంలో వైసిపి విజయం సాధించలేకపోయింది. వాస్తవానికి కడపకు ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వాల్సింది కేంద్రం. విభజన చట్టంలో కడప స్టీల్ ప్లాంట్ అంశం ఉంది. నిజంగా ముఖ్యమంత్రి జగన్‌కు కడప స్టీల్ ప్లాంట్ పై చిత్తశుద్ధి ఉండి ఉంటే ఈ నాలుగేళ్లలో వెనకబడిన కడప జిల్లా ప్రాజెక్టు కోసం ఎందుకు కేంద్రంపై ఒత్తిడి చేయలేదని ఇప్పుడు విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఎలాగయినా వైకాపా ఓట్లకు గండికొట్టాలన్నది బాబు వ్యూహంగా ఉంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం నూతన రాజకీయ ప్రత్యామ్నాయ ఏర్పాటుకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఉమ్మడి వేదికగా కసరత్తు చేస్తున్నాయి. కొత్తగా ఏర్పాటైన రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తామని చెప్పిన జగన్ విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. సమగ్రాభివృద్ధికి, సామాజిక న్యాయ సాధనకు, ప్రజా సంక్షేమ కల్పనకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ కార్యక్రమం ముందడుగుగా సాగనున్నారు. మొత్తంగా ఎవరికి వారు వ్యూహ ప్రతివ్యూహాల తో రాజకీయం వేడెక్కిస్తున్నారు.

# అవనిగడ్డ సభలో దత్తపుత్రుడికి సీఎం జగన్ స్ట్రాంగ్ కౌంటర్





అవనిగడ్డ: గత పాలకులు తాము చేసిన మంచేంటో చెప్పలేని పరిస్థితికి చేరుకున్నారని.. పేదవాడి బాగోగులు పట్టించుకునే ప్రభుత్వం తమదని సీఎం జగన్ మరోసారి ఉద్ఘాటించారు.ఎన్టీఆర్ జిల్లా అవనిగడ్డ ప్రభుత్వ కళాశాలలో గురువారం జరిగిన రైతుల పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. పనిలో పనిగా చంద్రబాబు దత్తపుత్రుడి వ్యాఖ్యలకు సీఎం జగన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.వెన్నుపోటు దారులంతా ఎవరికీ మంచి చేయలేదు. పైగా ఎన్నికల తర్వాత వాళ్లు వాగ్దానాలు మరిచిపోతారు. కానీ, మన ప్రభుత్వం అలా కాదు. మేనిఫెస్టోలో ఇచ్చిన దాదాపు అన్ని హామీలు నెరవేర్చాం. పైగా మనం ఎవరికీ అన్యాయం చేయలేదు. మూడు రాజధానుల వల్ల మంచి జరుగుతోందని చెప్తున్నాం. కానీ, కొందరు చెప్పులు చూపిస్తూ దారుణమైన బూతులు మాట్లాడుతున్నారు. బూతులు తిట్టడంలో వీధి రౌడీలను మించిపోయారు.దత్త పుత్రుడితో ఏం మాట్లాడిస్తున్నారో మనమంతా చూస్తున్నాం. మూడు రాజధానుల వల్ల అందరికీ మేలు జరుగుతుందని చెబితే.. కాదు మూడు పెళ్లిళ్ల వల్లే మేలు జరుగుతుందని కొందరు అంటున్నారు. నాయకులుగా చెప్పుకుంటున్న వాళ్లు టీవీల్లో ఇలాంటి సందేశాలతో ఏం చెప్పాలనుకుంటున్నారు. వాళ్లు అలా మాట్లాడడం మొదలుపెడితే.. మన ఆడవాళ్ల మానప్రాణాలు, అక్కాచెల్లెమ్మల జీవితాలు ఏం కావాలి?. ఇలాంటివాళ్లా మన నాయకులు? ఇలాంటి నాయకులు మనకు దిశ దశ చూపగలారా?.. ఒక్కసారి ఆలోచించండి అని ప్రజలకు పిలుపు ఇచ్చారు సీఎం జగన్.ఇటువంటి దుష్టచతుష్టయం కూటమిగా ఏర్పడి.. మీ బిడ్డ మీద(తనను తాను ఉద్దేశిస్తూ సీఎం జగన్), ఈ ప్రభుత్వం మీద యుద్ధం చేస్తారట.. ఒక్క జగన్‌ను కొట్టడానికి ఇంత మంది ఏకం కావడం ఆశ్చర్యంగా అనిపిస్తుందని సీఎం జగన్ అన్నారు. కుతంత్రాలను, కుళ్లును, మీడియాను, దత్తపుత్రుడిని వాళ్లు నమ్ముకుంటే.. కానీ, తాను మాత్రం ప్రతీ అవ్వాతాతా, అక్కాచెల్లి, అన్నదమ్ములని నమ్ముకున్నానని సీఎం జగన్ తెలిపారు. ఇది మంచికి.. మోసానికి జరుగుతున్న యుద్ధమని.. పేదవాడికి.. పెత్తందారుడికి మధ్య జరుగుతున్న యుద్ధమని. సామాజిక న్యాయానికి.. సమాజాన్ని ముక్కలు చెక్కలు చేయాలనుకుంటున్న వాళ్లకు మధ్య జరుగుతన్న యుద్ధమని.. ఇలాంటి యుద్ధంలో కుట్రలు, కుతంత్రాలు రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువగా కనిపిస్తాయని సీఎం జగన్ పేర్కొన్నారు.ఈ మోసాలను నమ్మొద్దు.. ఈ యెల్లో మీడియాను పట్టించుకోవద్దు.. మంచిని మాత్రమే కొలమానంగా తీసుకోండి. మంచి జరిగింది అంటే.. జగనన్నకు తోడు నిలవండి. ఈ బిడ్డకు మీ గుండెలో చోటు ఇవ్వండి అని ఆకాంక్షించారు సీఎం జగన్.

## అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు చట్టసవరణకు గవర్నర్ ఆమోదం

అమరావతి: అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపుకు ఉద్దేశించిన చట్టసవరణలకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలిపారు.అర్హులైన పేదలకు అమరావతిలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చట్ట సవరణ చేశారు. సీఆర్డీఏ, ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్ట సవరణలకు ఆమోదం తెలుపుతూ గవర్నర్ గురువారం నోటిఫికేషన్ జారీ చేశారు.పాలకవర్గంతోపాటు ప్రత్యేక అధికారి కూడా నిర్ణయం తీసుకునేలా సీఆర్‌డీఏ చట్ట సవరణ చేశారు. మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేసేందుకు అవకాశం కల్పిస్తూ గవర్నర్ నోటిఫికేషన్ ఇచ్చారు. రాజధాని ప్రాంతంలోని వారికే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ఈ చట్ట సవరణ చేశారు.

## చంద్రబాబును చూస్తే ఊసరవెల్లి సిగ్గుపడుతుంది.. వారిని సమర్థించను

అమరావతి: పవన్ కల్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని మండిపడ్డారు మంత్రి బొత్స సత్యనారాయణ. జనసేన పార్టీకి ఒక విధానం లేదని విమర్శించారు.నోరుంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే వ్యవస్థలు సహించవన్నారు. అందరూ చెప్పులు చూపిస్తే నువ్వు ఏమవుతావ్ అని పవన్‌ను ప్రశ్నించారు. టీడీపీతో టై అప్ అయ్యారు కాబట్టే పవన్‌ను ప్యాకేజీ స్టార్ అంటున్నారని పేర్కొన్నారు. తాను ప్యాకేజ్ స్టార్ కాదని ఆయన నిరూపించుకోవాలన్నారు.పవన్ చంద్రబాబు దత్తపుత్రుడని వైఎస్సార్‌సీపీ మొదట్నుంచి చెబుతూనే ఉంది. మేం చెప్పింది నిజమేనని నిన్నటి భేటీతో నిరూపితమైంది. టీడీపీకి జనసేన బి పార్టీ. జనసేన రాజకీయ పార్టీ కాదు.. సెలిబ్రిటీ సంస్థ. పవన్ లాంటి వాళ్ళ వలనే రాజకీయ నాయకులు పలచనైపోతున్నారు. పవన్ అన్నయ్య చిరంజీవి ఎంత గౌరవంగా ఉన్నాడు. అని బొత్స వ్యాఖ్యానించారు.చంద్రబాబును చూస్తే ఊసరవెల్లి సిగ్గుపడుతుంది. చంద్రబాబు అవినీతి, దోపిడీలకు ఒక చిహ్నంలా ఉన్నాడు. రాజధాని రైతుల ముసుగులో వస్తున్నవారిని సమర్ధించను. వాటర్ బాటిళ్ళు మా వాళ్ళు వేయలేదు. వాటర్ బాటిళ్ళు వాళ్ళ వైపు నుంచే వచ్చాయి.

# శ్రీవారిని దర్శించుకున్న నిర్మలా సీతారామన్



తిరుమల,అక్టోబర్20(ఆర్ఎన్ఎ):ఉదయం తిరుమల శ్రీవారిని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దర్శించుకున్నారు. ఆమెకు టీటీడీ ఛైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి, ఈఓ ధర్మారెడ్డి లు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనం అందించగా అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన నిర్మలా సీతారామన్ భక్తులతో సరదాగా మాట్లాడారు. తమిళనాడుకు చెందిన ఓ చిన్ని పాప ఫొటో అడగడంతో ఆ పాపతో ఫొటో దిగారు. తన కారులో ఉన్న ప్రసాదాలను తెప్పించి ఓ బాలుడికి ఇచ్చారు. తిరుపతి జిల్లాలో మూడు రోజుల పర్యటనలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బిజీబిజీగా ఉన్నారు. తిరుపతిలో జరుగనున్న టాక్స్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో నిర్మలా సీతారామన్ పాల్గొననున్నారు. సమావేశం అనంతరం తిరుమలకు చేరుకుని బస చేయనున్నారు. శుక్రవారం మరోమారు శ్రీవారిని దర్శించుకోనున్నారు. అనంతరం.. శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకోవడానికి కాళహస్తి చేరుకోనున్నారు. శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకుని తిరిగి ఢిల్లీ పయనం కానున్నారు. గతరాత్రి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

# టీడీపీ కలవని, పొత్తు పెట్టుకోని పార్టీ అంటూ లేదు: మంత్రి బుగ్గన



తిరుపతి: ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.ఏపీ వాణిజ్య వ్యవస్థలో పునర్వ్యవస్థీకరణ చేశామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ అడ్వైజరీ కమిటీ మీటింగ్‌పై మీడియా సమావేశంలో మాట్లాడారు మంత్రి. కమిటీ సమావేశంలో వ్యాపారాలకు సంబంధించి పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. విపక్షాలకు చెందిన మీడియా ఎప్పుడూ అసత్యాలు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.'2019లో ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ 7వ స్థానంలో ఉంటే.. ప్రస్తుతం 4వ స్థానంలో ఉన్నాం. భారత దేశంలో పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా ఏపీ నిలిచింది. రాష్ట్రానికి రూ.12వేల కోట్లు నుంచి రూ.13,500 కోట్లు పెట్టుబడులు వచ్చాయని అసెంబ్లీ సాక్షిగా వెల్లడించాం. రాష్ట్రాభివృద్ధి కోసం తెచ్చిన అప్పుల వివరాలను ఏనాడు దాచిపెట్టలేదు. కాగ్, ఆర్‌బీఐ, కేంద్ర ప్రభుత్వం ద్వారా నిజాలు తెలుసుకోండి'అని స్పష్టం చేశారు మంత్రి బుగ్గన.టీడీపీ కలవని, పొత్తు పెట్టుకోని పార్టీ అంటూ లేదని ఎద్దేవా చేశారు మంత్రి బుగ్గన. 'వైఎస్ఆర్ కాంగ్రెస్‌తో తప్ప అన్ని పార్టీలతో టీడీపీ పొత్తు పెట్టుకుంది. 2014 నుంచి అసెంబ్లీలో టీడీపీ నేతలు మాట్లాడిన మాటలు, వాడిన భాష రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. చంద్రబాబు జనసేన మధ్య ఎన్నిసార్లు పెళ్ళిళ్ళు అయ్యాయి, ఎన్నిసార్లు విడాకులు అయ్యాయి. ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు రాజకీయాల్లో ఓపిక ఉండాలి, పవన్ కల్యాణ్ వాఖ్యలు సరికావు.మూడు రాజధానులతో మూడు ప్రాంతాలు అభవృద్ధి సాధించాలి. ఒకే ప్రాంతంలో ఉండటం వల్ల అసమానతలు వచ్చాయి. వీటిని తొలగించడానికే అభివృద్ధి వికేంద్రీకరణ. కర్నూలులో కోర్టు, విశాఖలో సెక్రటేరియట్, గుంటూరులో అసెంబ్లీ పెట్టడం తప్పా? తాను చేసిందే సరి అంటాడు చంద్రబాబు, ఆయన పాలసీలో నిలకడ లేదు, ఒక సిద్ధాంతం లేదు. ఒకే పార్టీతో ఎన్నిసార్లు కలుస్తారు. ప్రజాస్వామ్య విలువల్ని ఏనాడు చంద్రబాబు పాటించలేదు' అని ఆయన టీడీపీపై ధ్వజమెత్తారు.

# సంపాదకీయం

శుక్రవారం 21-10-2022

## రక్షణ రంగంలో మేకిన్ ఇండియా

భారత వాయుసేన (ఐఏఎఫ్) అమ్ములపొదిలోకి మరో అస్త్రం వచ్చి చేరింది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన అత్యాధునిక తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ (ఎల్‌సీ హెచ్) 'ప్రచండ' చేరికతో మన సైన్యానికి కొత్త జవసత్వాలు సమకూరాయి. జోద్‌పూర్ వైమానిక కేంద్రం వేదికగా సైనిక ఉన్నతాధికారులతో కలసి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తొలివిడతగా నాలుగు హెలికాప్టర్లను లాంఛనంగా వాయుసేనలోకి ప్రవేశపెట్టారు. పలు విధాలుగా ఇది కీలక ఘట్టం. పొరుగున చైనా నుంచి పొంచివున్న ముప్పు నేపథ్యంలో ప్రధానంగా ఎత్తైన పర్వత ప్రాంతాల్లో సైతం శత్రువులపై పోరాడే దేశవాళీ ఛాపర్ ఇప్పుడు మన చేతిలో ఉన్నట్టయింది. ప్రభుత్వ రంగ హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్ ? హాల్) తయారు చేసిన ఈ లోహవిహంగం గణనీయంగా ఆయుధాలు, ఇంధనం తీసుకొని 5 వేల మీటర్ల ఎత్తున కూడా కిందకు దిగగలదు. టేకాఫ్ తీసుకోగలదు. ప్రపంచంలో అలాంటి యుద్ధ హెలికాప్టర్ ఇదొక్కటే అని నిపుణుల మాట. అతి వేడిగా ఉండే ఎడారుల్లో, రక్తం గడ్డ కట్టించే అతి ఎత్తైన ప్రాంతాల్లో, విద్రోహ చర్యల్ని విచ్ఛిన్నం చేసే వేళల్లో ? ఇలా అన్ని యుద్ధ సందర్భాల్లో గురి తప్పకుండా లక్ష్యాన్ని ఛేదించ గలగడం ఈ లోహ విహంగాల ప్రత్యేకత. వెరసి, సైనిక ఆయుధాలను విదేశాల నుంచి కొనడానికే పేరుబడ్డ భారత్ ఈ దేశీయ తయారీ యుద్ధ హెలికాప్టర్లతో కనీసం ఇంతవరకైనా బయ్యర్ నుంచి బిల్డర్‌గా మారింది. 'మేకిన్ ఇండియా' స్వప్నసాకారంలో ఒక అడుగు ముందుకు పడింది. 1999 నాటి కార్గిల్ యుద్ధవేళ దేశీయంగా తయారైన తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ అవసరం తొలిసారిగా మనకర్థమైంది. అప్పటికి మన దగ్గర చేతక్, చీతా లాంటి హెలికాప్టర్లే ఉన్నాయి. కానీ మరింత చురుగ్గా, బహు పాత్రపోషణ చేయగలవి అవసరమయ్యాయి. ఆ పరిస్థితుల్లో తొలి దశ చర్చల తర్వాత 2006 అక్టోబర్‌లో ప్రభుత్వం ఎల్‌సీహెచ్ ప్రాజెక్టును 'హాల్'కు మంజూరు చేసి, వాటిని అభివృద్ధి చేసే బాధ్యతను అప్పగించింది. అలా పైలట్, కోపైలట్‌లు ఒకరి వెనుక మరొకరు కూర్చొనేలా ఈ రెండు ఇంజన్ల, 5.8 టన్నుల లోహ విహంగాన్ని డిజైన్ చేశారు. అనేక కఠిన పరీక్షల అనంతరమే ఈ ఛాపర్లకు అనుమతినిచ్చి, సైన్యంలోకి తీసుకున్నారు. అందుకు 2010? 2015 మధ్య 4 నమూనా ఛాపర్లు సిద్ధం చేసి, రకరకాల ఎత్తుల్లో, 2 వేలకు పైగా గగనయాన పరీక్షలు చేశారు. 2017లో వైమానిక దళ నమూనాకూ, 2019లో ఆర్మీ నమూనాకూ తొలిదశ అనుమతి వచ్చింది. నిరుడు నవంబర్‌లో ప్రధాని మోదీ ప్రతీకాత్మకంగా ఎల్‌సీహెచ్‌ను భారత వైమానిక దళానికి అప్పగించి, ఆఖరి ఘట్టానికి తెర తీశారు. ఈ మార్చిలో భద్రతా వ్యవహారాల మంత్రివర్గ సంఘం వాయుసేనకు 10, ఆర్మీకి 5 ? మొత్తం 15 ఎల్‌సీహెచ్‌ల తయారీకి ఆమోదం తెలిపింది. దరిమిలా సెప్టెంబర్ 29న బెంగళూరులో ఆర్మీలోకీ, ఇప్పుడు జోద్‌పూర్‌లో వాయుసేనలోకీ ఎల్‌సీహెచ్‌లను లాంఛనంగా ప్రవేశపెట్టారు. ఇలాంటి ఎల్‌సీహెచ్‌లు 160 దాకా మనకు అవసరం. గంటకు 268 కి.మీ గరిష్ఠ వేగంతో వెళ్ళగల ఈ 'ప్రచండ' ఛాపర్లలో అనేక ప్రత్యేకతలున్నాయి. 6.5 కి.మీ ఎత్తున ఎగరగల సత్తా ఈ లోహ విహంగం సొంతం. 20 ఎంఎం టరెట్ గన్, 70 ఎంఎం రాకెట్లు, గగనతల క్షిపణి వ్యవస్థలతో ఇది యుద్ధసన్నద్ధమై ఉంటుంది. శత్రు రాడార్ల గురి నుంచి రక్షణవ్యవస్థ ఉండే ఈ ఛాపర్ ముష్కరుల గగనతల భద్రతావలయాన్ని ఛేదించి, విద్రోహ చర్యలను తిప్పికొడుతుంది. తొలి దేశీయ యుద్ధ విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ జలప్రవేశం చేసి నెల తిరిగేసరికి ఇప్పుడు ఈ యుద్ధ హెలికాప్టర్లు మన వైమానికదళానికి సమకూరడం సంతోషమిచ్చే పరిణామం. వీటికన్నా ముందే ఈ జూన్‌లో తీరప్రాంత గస్తీ దళంలోకి దేశవాళీ అడ్వాన్స్??డ లైట్ హెలికాప్టర్ ఎంకె?3 వచ్చి చేరింది. భారత రక్షణ రంగానికి ఇవన్నీ శుభసూచనలు. రక్షణ రంగంలో ఒకపక్క దిగుమతులు తగ్గించుకొంటూనే, మరోపక్క అంతర్జాతీయ వేదికపై తన ఉనికిని చాటుకుంటున్నట్టయింది. గత అయిదేళ్ళలో మన రక్షణ ఎగుమతులు 334 శాతం పెరిగాయని సర్కారు వారి మాట. ప్రస్తుతం 75కి పైగా దేశాలకు మన రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నాం. మన తేలికపాటి యుద్ధ విమానం తేజస్‌పై మలేసియా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, అమెరికా, ఇండొనేసియా, ఫిలిప్పైన్స్ సైతం ఆసక్తి కనబరచడం విశేషం. రక్షణ ఉత్పత్తుల దేశవాళీ డిజైనింగ్, అభివృద్ధి, తయారీకై కొన్నేళ్ళుగా తీసుకుంటున్న విధాన నిర్ణయాలు క్రమంగా ఫలితమిస్తున్నట్టున్నాయి. విదేశాల నుంచి రక్షణ ఉత్పత్తుల్ని మనం దిగుమతి చేసుకోవడం 2012?16తో పోలిస్తే, 2017?21లో దాదాపు 21 శాతం తగ్గాయని స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చెబుతోంది. అయితే, ఇప్పటికీ ఆయుధాల దిగుమతిలో ప్రపంచంలో మనం ముందు వరుసలోనే మిగిలాం. రష్యన్ తయారీ ఆయుధాలపై భారీగా ఆధార పడ్డాం. ఈ పరిస్థితి మారాలంటే, తక్కువ వ్యయంతోనే ప్రపంచ ప్రమాణాలను అందుకొనే సాంకేతి కతను అభివృద్ధి చేయాలి. అదే అతి పెద్ద సవాలు. చిక్కులు లేకుండా ప్రభుత్వం అవసరమైన వనరుల్ని అందించి, పరిశోధన ? అభివృద్ధిని ప్రోత్సహిస్తే, కీలక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించి ఆ సవాలును అధిగమించవచ్చు. రక్షణ రంగంలో దిగుమతులు తగ్గించుకొని, సొంత కాళ్ళ మీద నిలబడవచ్చు. దృఢసంకల్పం ఉంటే అది అసాధ్యమేమీ కాదని 'ప్రచండ్' రూపకల్పన చెబుతోంది. సాధించిన ఘనతతో పాటు సాధించాల్సిన లక్ష్యాలను మరోసారి గుర్తుచేస్తోంది.

# కన్నా బీజేపీ గుడ్ బై...?



గుంటూరు, అక్టోబరు 20, భారతీయ జనతా పార్టీ ఏపీ శాఖ మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ ఆ పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో చేసిన ప్రకటన కలకలం రేపింది. పవన్ కల్యాణ్ బీజేపీకి దూరమవడం వెనుక సోము వీర్రాజు ఏకపక్ష వైఖరే కారణం అని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. కొన్నాళ్ళుగా పార్టీ వ్యవహారాలపై ఆయనకు ఎలాంటి సమాచారం లేకపోవడంతో పూర్తిగా ఇంటికే పరిమితమయ్యారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న సమయంలో బీజేపీలో ఉండటం కన్నా ఏదో ఓ పార్టీలో చేరడమే మంచిదని ఆయన అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. సోము వీర్రాజు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన తర్వాత తన రాజకీయ అనుచరులతో ఆయన సమావేశం కానున్నారు. అందులో తన రాజకీయ కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ ఒంటరిగా పోటీ చేస్తే గెలవడం కష్టం. కన్నా లక్ష్మీనారాయణకు వ్యక్తిగత ఇమేజ్ ఉన్నప్పటికీ పార్టీ పరమైన ఆదరణ లేకపోతే గెలుపొందడం కష్టం. గతంలో గుంటూరు పశ్చిమ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. గత ఎన్నికల్లో బీజేపీ తరపున నర్సరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. ఈ సారి ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టసభల్లోకి వెళ్లాలని అనుకుంటున్నారు. అందుకే ఆయన తన రాజకీయ అడుగులు వేగంగా వేస్తున్నారని అంటున్నారు. కన్నా లక్ష్మీనారాయణ బీజేపీకి గుడ్ బై చెబితే ఏ పార్టీలో చేరుతారన్న అంశంపై విస్తృతమైన చర్చ జరుగుతోంది. నిజానికి కన్నా లక్ష్మీనారాయణ గత ఎన్నికలకు ముందే వైఎస్ఆర్‌సీపీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. పాదయాత్రలో ఉన్న జగన్ వద్దకు వెళ్లి కండువా కప్పించుకునేందుకు సిద్ధమయ్యారు. ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేసుకున్నారు. కానీ చివరి క్షణంలో అమిత్ షా నుంచి ఫోన్ రావడంతో అనారోగ్యం పేరుతో ఆస్పత్రిలో చేరిపోయారు. ఆయన వైసీపీలో చేరడం కాన్సిల్ అయింది. ఆ తర్వాత ఆయనకు ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాల్సి రావడంతో ఆయనతో సహా అందరూ పరాజయం పాలయ్యారు. ఆ తర్వాత ఏపీ బీజేపీ అధ్యక్ష పదవిని కూడా కోల్పోయారు. అప్పట్నుంచి బీజేపీలో ప్రాధాన్యం లేకుండా పోయింది. ఇప్పుడు పార్టీ మారాలనుకుంటే ఆయన మళ్లీ వైఎస్ఆర్‌సీపీ వైపు చూస్తారా లేక మరో ప్రత్యామ్నాయ పార్టీ వైపు అడుగులు వేస్తారా అన్నదానిపై స్పష్టత లేదు. తాను ఏపీ బీజేపీ అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు వైఎస్ఆర్‌సీపీపై తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు. ఈ కారణంగా ఆయన వైఎస్ఆర్‌సీపీ వైపు చూడకపోవచ్చని చెబుతున్నారు. మరో వైపు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుతో ఆయనకు ఎప్పట్నుంచో రాజకీయ వైరం ఉంది. వైఎస్ హయాం నుంచి చంద్రబాబుపై ఘాటుగా విరుచుకుపడేవారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ విషయంలో కన్నా సాఫ్ట్ గానే ఉంటారు. అయితే ఆ పార్టీలో చేరుతారా లేదా అన్నదానిపై స్పషత లేదు. కన్నా బీజేపీపై అసంతృప్తిగా ఉన్నారు... అనుచరులతో సమావేశం అవుతున్నారు. కానీ పార్టీ మారుతారా లేదా అన్నదానిపై మాత్రం స్పష్టత లేదు.

# ఢిల్లీ నుంచి పవన్‌కు పిలుపు..?

విజయవాడ, అక్టోబరు 20,జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఢిల్లీ నుంచి పిలుపువచ్చిందనే ప్రచారం సాగుతోంది.. తన విశాఖ పర్యటనలో చోటు చేసుకున్న పరిణామాలపై సీరియస్‌గా స్పందించిన పవన్ కల్యాణ్.. ఢిల్లీకి పోం.. ఇక్కడే తేల్చుకుంటాం అని ప్రకటించిన విషయం తెలిసిందే.. అయితే.. హస్తిన నుంచి పవన్‌కు పిలుపు వచ్చినట్టుగా తెలుస్తోంది.. గత రెండు రోజులుగా జరిగిన పరిణామాలతో పవన్ కల్యాణ్‌ను ఢిల్లీకి రావాల్సిందిగా బీజేపీ పెద్దలు ఆహ్వానించినట్టు సమాచారం. అయితే, ప్రస్తుతం జనసేనాని హైదరాబాద్‌లో ఉన్నారు.. దీంతో, ఆయన ఢిల్లీ వెళ్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.. మరోవైపు.. భారతీయ జనతా పార్టీతో గ్యాప్ ఉందని ఇటీవలే కామెంట్ చేశారు పవన్? రోడ్ మ్యాప్ ఇవ్వాలని బీజేపీ హైకమాండ్‌ను కోరిన తనపై విమర్శలు కూడా వచ్చాయని గుర్తుచేసుకున్నారు.. అయితే, ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు బీజేపీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు.. దీంతో, పవన్ హస్తినకు వెళ్తారా? వెళ్తే.. బీజేపీతో ఎలాంటి విషయాలపై చర్చ జరగనుంది అనేది ఉత్కంఠగా మారింది. అయితే, తాజాగా, పవన్ చేసిన వ్యాఖ్యలు మాత్రం.. కమలానికి జనసేన కటీఫ్ చెప్పినట్టే అనే సంకేతాలు ఇచ్చాయి.. బీజేపీ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన పవన్.. బీజేపీ తనకు ఇప్పటికీ వైసీపీ పోరాటం విషయంలో రోడ్ మ్యాప్ ఇవ్వలేదన్నారు. ఇంకెంత కాలం వెయిట్ చేయాలంటూ ప్రశ్నించారు. అందుకే తాను వ్యూహాలు మార్చుకోవాల్సి వచ్చిందని.. ఇకపై ఏపీలో కొత్త రాజకీయ ముఖ చిత్రం చూస్తారంటూ కామెంట్ చేశారు.. ఇంత పెద్ద జనసేన పార్టీ పెట్టుకుని, ప్రాణాలిచ్చే లక్షలాది మంది కార్యకర్తలు ఉండి.. తాను బీజేపీని రోడ్ మ్యాప్ ఇవ్వమని అడగడం ఏంటని.. అసలు తనకు సిగ్గు ఉందా అంటూ ఉండవల్లి తనను తిడుతూ ఉంటారన్నారు. కానీ, తానేమీ ఆ తిట్లకు బాధపడడం లేదన్నారు. ఎందుకంటే పెద్ద వాళ్లు తిడితే ఆశీస్సులా తీసుకుంటా. బీజేపీ మీద తనకు గౌరవం ఉంది. అలా అని చెప్పి తన స్థాయిని చంపుకోలేను.. ఊడిగం చేయలేనని ఘాటుగా స్పందించారు పవన్. ఇక, జనసేనాని హాట్ కామెంట్లు చేసిన కొద్ది క్షణాల్లోనే సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చారు టీడీపీ అధినేత చంద్రబాబు.. విజయవాడలో పవన్ బస చేసిన హోటల్‌కు వెళ్లి ఆయన్ను పరామర్శించారు దాదాపు గంటన్నరపాటు చర్చలు జరిపారు.. ప్రభుత్వ విధానాలపై కలిసికట్టుగా పోరాటం చేయాలనే నిర్ణయానికి వచ్చారు.. ఇదే సమయంలో.. టీడీపీ-జనసేన దగ్గర అయినట్టే.. మళ్లీ కలిసి పోటీచేస్తారనే ప్రచారం కూడా సాగుతోంది.. చంద్రబాబు-పవన్ అంతసేపు మాట్లాడారంటే.. ఏదో కీలకమైన నిర్ణయానికే వచ్చిఉంటారని.. ఏపీ రాజకీయాల్లో ఏదైనా జరుగొచ్చు అనే చర్చ హాట్ టాపిక్‌గా మారింది.. అయితే, పవన్ కల్యాణ్ చేజారిపోయే ప్రమాదం ఉందని భావించిన బీజేపీ ఢిల్లీ పెద్దలు.. వెంటనే ఆయన్ను హస్తినకు రావాలని ఆహ్వానించినట్టుగా తెలుస్తోంది. మరి ఏపీ రాజకీయాల్లో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో వేచిచూడాలి.

## ఏపీలో 32 ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు

ఒంగోలు, అక్టోబరు 20, విత్తు నుంచి విక్రయం వరకు, పురుగుమందుల నుంచి యంత్ర పరికరాల వరకు రైతులకు రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) ఎన్నో సేవలు అందిస్తున్న సంగతి తెలిసిందే. రైతులకు అడుగడుగునా తోడుగా నిలవాలన్న సంకల్పంతో ప్రభుత్వం గ్రామానికో ఆర్బీకే చొప్పున రాష్ట్రంలో ఒకేసారి 10,778 ఆర్బీకేలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వీటిలోని డిజిటల్ కియోస్క్‌ల ద్వారా సర్టిఫై చేసిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను బుక్ చేసుకున్న గంటల్లోనే రైతుల ముంగిటకు చేరుస్తున్నారు. ధాన్యంతో సహా పండించిన పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే ఆర్బీకేలు.. నీతి ఆయోగ్, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐసీఏఆర్), వరల్డ్ బ్యాంక్, ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏవో) వంటి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ప్రశంసలు అందుకున్నాయి. వివిధ దేశాలు, మన దేశంలోని వివిధ రాష్ట్రాలు సైతం ఆర్బీకేలను సందర్శించి వాటి సేవలను ప్రశంసిస్తున్నాయి. తమ రాష్ట్రాలు, దేశాల్లోనూ ఆర్బీకేలను ఏర్పాటు చేస్తున్నాయి. ఇప్పుడు ఆర్బీకేల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల (పీఎంకేఎస్‌కే)ను తీసుకొచ్చింది. గ్రామ స్థాయిలో రైతు సమస్యలన్నింటికీ ఒకే పరిష్కార కేంద్రంగా వీటిని తీర్చిదిద్దనుంది. తొలి దశలో అక్టోబర్ 17న 864 కేంద్రాలను ఏర్పాటు చేయగా ఏపీలో 32 కేంద్రాలను ప్రారంభించారు. ఇటీవలే ప్రారంభించిన వన్ నేషన్?వన్ ఫెర్టిలైజర్ కింద భారత్ బ్రాండ్ పేరిట కంపెనీల రిటైల్ అవుట్‌లెట్ల ద్వారా ఎరువులు పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఏపీ స్ఫూర్తితో నీతి ఆయోగ్, కేంద్ర బృందాలిచ్చిన నివేదిక ఆధారంగా వీటిని బహుళ ప్రయోజనాలు అందించే పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సంకల్పించింది. ఈ షాపులన్నింటినీ ఒకే డిజైన్, రంగులు ఉండేలా తీర్చిదిద్దనుంది. గ్రామ స్థాయిలో 150 చ.అ., బ్లాక్/ సబ్ డివిజన్ స్థాయిలో 200 చ.అ., జిల్లా స్థాయిలో 2 వేల చ.అ., విస్తీర్ణంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అక్టోబర్ 17న 864 కేంద్రాలను ప్రారంభించగా.. వీటిలో 32 ఏపీలో ఉన్నాయి. వీటిలో గుంటూరులో 3, పశ్చిమ గోదావరి, కృష్ణా, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నంద్యాల, శ్రీకాకుళం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో రెండేసి చొప్పున, నెల్లూరు, వైఎస్సార్, చిత్తూరు, ఏలూరు, కర్నూలు, అనంతపురం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, కోనసీమ, అనకాపల్లి, ఎన్టీఆర్ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేశారు. ఇక దేశవ్యాప్తంగా మొదటి దశలో నవంబర్‌లో 37,460 జిల్లా స్థాయి, 2023 జనవరిలో 1,82,126 బ్లాక్ స్థాయి, ఫిబ్రవరిలో 1,16,049 గ్రామ స్థాయి కిసాన్ సమృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ స్థాయి కేంద్రాల్లో పీవోఎస్, క్యూఆర్ కోడ్, స్కానింగ్ మిషన్లు, వ్యవసాయ మ్యాగజైన్లు, పంట సాగు ప్రణాళికలు, భూముల సారం? పంటల మ్యాపులు, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన చార్టులు ప్రదర్శిస్తారు. స్మార్ట్ టీవీలు, భూసార, విత్తన, పురుగుల మందుల పరీక్ష కిట్‌లు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, డ్రోన్లు అందుబాటులో ఉంచుతారు. ఇక జిల్లా స్థాయి, గ్రామ, బ్లాక్ కేంద్రాల్లో భూసార, విత్తన, పురుగుల మందులు, నీటి పరీక్ష కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తారు. ఏటీఎంలు, సోలార్ ఎనర్జీ ప్యానళ్లు, హెల్ప్ డెస్క్‌లు, కామన్ సర్వీస్ సెంటర్లు అందుబాటులో ఉంటాయి. రైతులకు సంప్రదాయ, జీవ, సేంద్రియ ఎరువులతోపాటు నాణ్యమైన విత్తనాలు, పురుగుల మందులు, సూక్ష్మపోషకాలు వంటివాటిని రైతులకు సరఫరా చేస్తారు. యంత్ర పరికరాలు, డ్రోన్లు అందుబాటులో ఉంచుతారు. ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తారు. స్మార్ట్ టీవీల ద్వారా ఉత్తమ వ్యవసాయ పద్ధతులు ఆదర్శ రైతుల విజయగాథలు, తాజా సాంకేతికత వివరాలు అందిస్తారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా కొత్త వినూత్న వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, తదితర వివరాలను పంచుకుంటారు.

## అప్పుల లెక్కలు తేలతాయా

విజయవాడ, అక్టోబరు 20, ఏపీ కార్పొరేషన్ల అప్పుల లెక్క తేలుస్తామంటూ కేంద్రం నుంచి ఓ బృందం ఏపీకి వచ్చింది. ప్రత్యేకంగా ఆడిట్ చేస్తోంది. కానీ ఏపీ ప్రభుత్వం కార్పొరేషన్ల పేరుతో తీసుకున్న అప్పులన్నీ క్లియర్‌గా ఉన్నాయి. దాచి పెట్టడానికి కూడా సాధ్యం కాదు. కానీ ఆ అప్పులన్నీ.. నాన్ గ్యారంటీ అప్పులని.. ఆ కార్పొరేషన్లకు ఆస్తులున్నాయని.. ఇలా రకరకాలుగా ప్రభుత్వం వాదిస్తోంది. ఇలాంటి వాదనను మొదట్లోనే తుంచేయాల్సిన కేంద్రం? వాటి పేరుతో కాలయాపన చేస్తుండటంతోనే అసలు వారి తీరుపై అనుమానాలు వ్యక్తం కావడానికి కారణం అవుతోంది. ఏపీ ఆదాయానికి.. ఖర్చుకు పొంతన ఉండటం లేదు. ఆరు నెలల్లో వచ్చిన ఆదాయం కన్నా చేసిన ఖర్చు రూ. 70వేల కోట్లు ఎక్కువ. అంటే పెద్ద మొత్తంలో అప్పులు.. బిల్లుల బకాయిలు తయారయ్యాయన్నమాట. అంటే ఏడాదిలో ఎంత ఉండాలి ? ఇంత పెద్ద మొత్తంలో లోటు ఏర్పడటానికి కారణం. వస్తున్న ఆదాయం అతా అప్పులకు..వడ్డీలకు చెల్లించడం.. రోజు గడవడానికి మళ్లీ అప్పులు చేయడం. ఇటీవలి కాలంలో అప్పులకు.. వడ్డీలకు కూడా అప్పులు చేసేంతగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. నిజానికి ఈ లెక్కలు తెలుసుకోవాలంటే కేంద్రానికి చిటికెలో పని. బ్యాంకులకు ఒక్క ఆర్డర్ వేస్తే మొత్తం చిట్టా తెచ్చి ఇస్తారు. అక్కడి వరకూ వద్దంటే.. నిబంధనల ప్రకారం ఆడిట్ చేస్తే చాలు. ఏపీ ప్రభుత్వ అధికారులు చెప్పే కుబుర్లన్నీ వినకుండా రూల్స్ ప్రకారం వెళ్లిపోతే మొత్తం బయటపడిపోతుంది. ఇందు కోసం నెలల తరబడి ఆడిట్ లు.. లేఖలు రాయాల్సిన పని లేదు. కానీ కేంద్రం.. ఏపీ సర్కార్ నిర్వాకం బయటపడకుండా ఉండటం.. ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కేందుకు ఎప్పటికప్పుడు అప్పులివ్వడానికే ఇలాంటి డ్రామాలాడుతోందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది.

## కాంగ్రెస్ పార్టీలో సస్పెన్షన్ ల పర్వం

విజయవాడ, అక్టోబరు 20, ఏపీలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సస్పెన్షన్ ల పర్వం కొనసాగుతోంది. మరో కీలక నేతపై వేటు వేస్తూ వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గానికి చెందిన దోవారి ఏసు దాస్ (డీవై దాస్)ను పార్టీ నుంచి బహిష్కరిస్తూ వైసీపీ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డీవై దాస్ పై బహిష్కరణ వేటు వేసినట్లు వైసీపీ ప్రకటించింది. పామర్రు నియోజకవర్గం నుంచి 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన దాస్.. ఆ తర్వాత టీడీపీలో చేరారు. 2019 ఎన్నికల తర్వాత ఆయన టీడీపీని వీడి వైసీపీలోకి వచ్చారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లుగా దాస్ పై వచ్చిన ఆరోపణలతో క్రమశిక్షణ సంఘం తీసుకున్న నిర్ణయం మేరకు చర్యలు చేపట్టినట్లుగా వెల్లడించారు. వైసీపీ పార్టీ అధికారం తిరిగి దక్కించుకునేందుకు అధినేత, సీఎం జగన్ టార్గెట్ 175 పేరుతో ముందుకు వెళుతున్నారు. ఈ క్రమంలో జగన్ పలు కీలక నిర్ణయాలు తీసుకోవటంతో పాటుగా ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కొనే విధంగా కార్యచరణను డిసైడ్ చేసుకుంటున్నారు. ఇందుకు ప్రధానంగా పార్టీ పటిష్టపై అదే స్థాయిలో ఫోకస్ చేస్తున్నారు. దీంతో నియోజకవర్గాల వారీగా పార్టీ నాయకులపై బాధ్యతల బరువును పెంచుతూ ఇంఛార్జ్‌లు గడప గడపకు వెళ్లాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రజల్లో ఉన్న వారికి మాత్రమే పార్టీ పదవులు, బాధ్యతలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఇటీవల తాడేపల్లిలో జరిగిన నియోజకవర్గ స్థాయి నాయకుల సమావేశంలో జగన్ సంకేతాలు ఇచ్చారు. దీంతో ఇప్పుడు పార్టీ నాయకులు అంతా గడప గడపకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేసుకోవటంతో సహా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అవసరం అయిన అన్ని మార్గాలను పార్టీ నేతలు పరిశీలిస్తున్నారని సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ పాలన, పార్టీ నిర్వహణను సమాంతరంగా నడిపించేందుకు జగన్ కీలకమయిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గాల వారీగా ఉన్న కొందరు నాయకులు పార్టీ కోసం చేయకుండా, కేవలం విభేదాలకు మాత్రమే అధికంగా ప్రాధాన్యత ఇవ్వటం కూడా సమస్యగా మారింది. ఇలాంటి విషయాలపై జగన్ చాలా కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించిన జోష్ పెరిగిపోవడంతో పార్టీలో మాట వినని నాయకులు, పని చేయని నాయకులు, విభేదాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే కొందరు నాయకులను సాగనంపేందుకు వెనకాడటం లేదు. అలాంటి నాయకులకు పని తీరు మార్చుకోవాలని టైం కూడా ఇవ్వకుండానే నేరుగా సస్పెన్షన్ వేటు వేసేస్తున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గానికి చెందిన రావి వెంకట రమణపై జగన్ సస్పెన్షన్ వేటు వేశారు. పార్టీ స్థాపించన నాటి నుంచి నియోజవకర్గంలో రావి పని చేశారు. పార్టీని నమ్ముకొని అనేక సందర్భాల్లో ప్రజా పోరాటాలు కూడ చేశారు. టీడీపీకి కంచుకోటగా ఉన్నపొన్నూరు నియోజకవర్గంలో వైసీపీకి ఊపిరి పోశారు. అయితే ఎన్నికల సమయంలో మాత్రం రావికి టిక్కెట్ దక్కలేదు. దీంతో అప్పటి నుండి రావి పార్టీలోనే ఉంటున్నా, అంతగా క్రియాశీలకంగా వ్యవహరించటం లేదు. ఎమ్మెల్యే కిలారి రోశయ్యతో వచ్చిన విభేదాలు, పార్టీ దృష్టికి రావి వ్యవహరం వెళ్ళింది. దీంతో క్రమశిక్షణ కమిటీ విచారణ జరిపి నివేదికను పార్టీ అధినేత జగన్ ముందు ఉంచారు. దీంతో రావిని సస్పెండ్ చేశారు. ఇదే కోవలో ఇప్పుడు కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గానికి చెందిన దాస్ కూడా చేరారు. ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ తో విభేదాలు రావటంతో దాస్ వేరు కుంపటి పెట్టారు. దీంతో నియోజకవర్గంలో పార్టీ రెండు గ్రూపులుగా తయారయ్యింది. పార్టీకి చెందిన శాసన సభ్యుడు ఉండగా ఆయన్ను కాదని పని చేయటం, సరికాదని కలసి పని చేసుకోవాలని పార్టీ నుండి వచ్చిన సూచనలను దాస్ పట్టించుకోకపోవటంతో సస్పెన్షన్ తప్పలేదని పార్టీ నేతలు చెబుతున్నారు.

## పవన్ అసంతృప్తి ఎందుకు

విజయవాడ, అక్టోబరు 20, భారతీయ జనతా పార్టీతో పొత్తు విషయంలో పవన్ కల్యాణ్ తన అసంతృప్తిని బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. బీజేపీని గౌరవిస్తాం.. ఊడిగం చేయలేమని ఒక్క మాట ద్వారా ఆ పార్టీతో దూరం జరగబోతున్నట్లుగా సంకేతాలు ఇచ్చారు. బీజేపీతో అలయెన్స్ ఉన్నప్పటికీ.. ఎక్కడో సరిగా లేదనే భావన కనపడుతోందని... ఆ విషయం తమకు తెలుసు, బీజేపీ నాయకత్వానికి కూడా తెలుసని పార్టీ ఆఫీసులో జరిగిన కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. బీజేపీతో కలిసి వెళ్లడానికే రోడ్ మ్యాప్ అడిగానని... వారు మ్యాప్ ఇవ్వక పోవడం వల్ల తనకు సమయం గడిచిపోతుందని చెప్పారు. తనకు పదవుల మీద వ్యామోహం లేదని... అయితే రౌడీలు రాజ్యాలు ఏలుతుంటే, గూండాలు గదమాయిస్తుంటే... ప్రజలను కాపాడుకోవడానికి తన వ్యూహాలను మార్చుకోవాల్సి వస్తుందని అన్నారు. అంటే పవన్ కల్యాణ్ రాజకీయ వ్యూహం మార్చుకున్నారని తేలిపోయింది. ప్రధాని మోదీకి కానీ, బీజేపీకి కానీ తాను వ్యతిరేకం కాదని చెప్పారు. బీజేపీని ఎప్పుడూ గౌరవిస్తామని... అలాగని ఊడిగం చేయలేమని చెప్పారు. వైసీపీ ముక్త ఏపీ కోసం .. పని చేస్తానని .. ఓట్లు చీలకుండా చేస్తానని పవన్ కల్యాణ్ పలుమార్లు చెప్పారు. ఓట్లు చీలనివ్వకపోవడం అంటే.. టీడీపీతో కలవడమేనని రాజకీయవర్గాలు విశ్లేషించాయి. ప్రధాన పోటీ టీడీపీ, వైఎస్ఆర్‌సీపీ మధ్య జరుగుతుంది. జనసేన పార్టీ కూడా ఓట్లు పొందుతుంది. దీని వల్ల జయాపజయాలు మారిపోతాయి. ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా... చూడాలని పవన్ నిర్ణయించుకున్నారు. గత ఎన్నికల్లో కమ్యూనిస్టులతో పొత్తులు పెట్టుకుని పోటీ చేసిన పవన్ .. ఎన్నికల్లో ఓటమి తర్వాత అనూహ్యంగా బీజేపీతో పొత్తులోకి వెళ్లారు. ఎలాంటి ఎన్నికలు లేకపోయినా బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. కానీ రెండు పార్టీలూ కలసి పని చేయలేకపోయాయి. ప్రత్యేకంగా ఓ సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకుని ఉమ్మడిగా కార్యకలాపాలు నిర్వహించాలనుకున్నారు. కానీ ముందుకు సాగలేదు. తిరుపతి ఉపఎన్నికలో జనసేన పోటీ చేయాలనుకున్నా.. బీజేపీనే పోటీ చేసింది. అదే సమయంలో పవన్ కల్యాణ్ ను సీఎం అభ్యర్థిగా ప్రకటించే విషయంలోనూ బీజేపీ వెనుకడుగు వేసింది. అలా ప్రకటించే చాన్స్ లేదని చెప్పేశారు. దీంతో పవన్ కల్యాణ్ తో పాటు జనసైనికులకూ బీజేపీ వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్న అభిప్రాయం బలపడింది. కొద్ది రోజులుగా టీడీపీ – జనసేన ఒక్కటేనని వైఎస్ఆర్‌సీపీ వాదిస్తోంది. చంద్రబాబు చెప్పినట్లే పవన్ చేస్తారని వైఎస్ఆర్‌సీపీ నేతలు విమర్శలు చేస్తూ ఉంటారు. ఇప్పుడు అదే పద్దతిలో పవన్ కల్యాణ్.. బీజేపీ వల్ల ప్రయోజనం లేదని వ్యూహం మార్చుకుంటానని చెప్పడం ద్వారా .. వైఎస్ఆర్‌సీపీ చేస్తున్న వాదన నిజమేనని పవన్ అంగీకరించినట్లు అవుతుంది. ఇదే అంశాన్ని వైఎస్ఆర్‌సీపీ ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉంది.

# ఏపీలో మళ్లీ 2014 కూటమి..?

విజయవాడ, అక్టోబరు 20, ఈ కలయిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అని బయటకు చెప్పుకోవచ్చు. ప్రభుత్వంపై పోరాటానికే పరిమితమని చెప్పవచ్చు. కానీ నమ్మేవారు ఎవరూ ఇక్కడ లేరు. వచ్చే ఎన్నికలకు ఖచ్చితంగా టీడీపీ, జనసేన కలసి ముందుకు వెళతాయనే క్లారిటీ అయితే వచ్చేసింది. పవన్ కళ్యాణ్ కు జరిగిన అవమానంపై చంద్రబాబు ఈరోజు స్పందించారు. గతంలో చంద్రబాబును తిరుపతి విమానాశ్రయం నుంచి వెనక్కు పంపినప్పుడు పవన్ కళ్యాణ్ చంద్రబాబు వద్దకు వచ్చి ఎందుకు పరామర్శించలేదు. అప్పుడు కూడా అదే ప్రజాస్వామ్యం రాష్ట్రంలో ఖూనీ అయింది కదా? అంటే మాత్రం సమాధానాలుండవు. అందులో ఎవరూ తప్పుపట్టడానికి ఏమీ లేదు. ఇద్దరూ కలిసి పోటీ చేయడానికి కూడా ఎవరూ అభ్యంతరం చెప్పరు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఎవరితోనైనా పొత్తులు పెట్టుకునే హక్కు ఉంటుంది. రాజకీయ పరిస్థితులను బట్టి పొత్తులు పెట్టుకుంటారు. రాజకీయ పార్టీలకు ఎప్పుడూ ఆ స్వేచ్ఛ ఉంటుంది. తెంచుకుంటారు. 2019 ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఎవరు అడిగారని బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నారు. బీజేపీ పట్టుబట్టిందా? లేక జనసేన వెళ్లి పొత్తుకు సిద్ధపడిందా? అంటే ఇటీవలే జరిగిన సంఘటనలకు అందరం ప్రత్యక్ష సాక్షులమే. దానికి వేరే జవాబు చెప్పాల్సిన పనిలేదు. టైం వచ్చింది. కలిశారు. బీజేపీతో తెగదెంపులు చేసుకోవ డానికి కూడా సంకోచం లేదు. వైసీపీని గద్దెదించాలనుకున్నప్పుడు, జగన్ ను విశాఖ ఎయిర్ పోర్టులో అరెస్ట్ చేసి వెనక్కు పంపినప్పుడు గుర్తుకు రాని ప్రజాస్వామ్యం ప్రతిపక్షంలోకి వచ్చిన వెంటనే గుర్తుకు వస్తాయి. అందుకు టీడీపీ, జనసేన, వైసీపీ ఏ పార్టీ మినహాయింపు కాదు. ప్రతిపక్షంలో ఒకలా, అధికారంలో ఉన్నప్పుడు మరోలా వ్యవహరించడం పార్టీల నైజమే. 2019 ఎన్నికలకు ముందు బీజేపీని తిట్టిన తిట్టు తిట్టకుండా ప్రసంగాలు చేసిన పవన్ కళ్యాణ్ హడావిడిగా కమలం పార్టీతో కరచాలనం ఎందుకు చేశారన్న ప్రశ్నకు సమాధానం దొరకదు. బీజేపీ కలసి వచ్చినా రాకున్నా 2024 ఎన్నికలకు పొత్తు కన్ఫర్మ్ అయింది. బీజేపీ కోర్టులో పవన్ కళ్యాణ్ బంతి విసిరారు. నిర్ణయించుకోవాల్సింది ఇక బీజేపీ. టీడీపీతో కలసి పనిచేసేందుకు ముందుకు వస్తే ఓకే. లేకుంటే తెగదెంపులకు రెడీ అయిపోయినట్లే. అయితే సీట్ల పంపకం జరగలేదు. ఏ స్థానాల్లో ఎవరు పోటీ చేయాలన్నది ఖరారు కాలేదు. మిగిలిదంతా సేమ్‌టుసేమ్. 2014 లో జరిగిన రాజకీయ పరిణామాలే పదేళ్ల తర్వాతరిపీట్‌కాబోతున్నాయన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. అయితే పొత్తులతో ఎవరికి ఉపయోగం? ఎవరికి నష్టం? అన్నది పక్కన పెడితే ఏపీ రాజకీయాలు నేటి నుంచి మరింత హీటెక్కబోతున్నాయన్నది వాస్తవం.

# పొత్తులతో ఎవరికి లాభం.. ఎవరికి నష్టం

తిరుపతి, అక్టోబరు 20, రాజకీయాల్లో మరో ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది? రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రం మారుతోంది అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించిన కొద్దిసేపటికే.. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు.. అంతకుముందు బీజేపీతో పొత్తు విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు పవన్.. జనసేన లాంటి పార్టీ బీజేపీని రోడ్ మ్యాప్ అడగమేంటని విమర్శలు వచ్చాయని గుర్తుచేసుకున్న పవన్.. ఎందుకో బీజేపీతో పొత్తు ఉన్నా.. పూర్తిస్థాయిలో కలిసి వెళ్లలేకపోతున్నామని వ్యాఖ్యానించారు.. ఈ విషయం బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి కూడా తెలుసని.. ప్రధాని మోడీ, బీజేపీ నాయకత్వం అంటే నాకు గౌరవమే.. అలాగని ఊడిగం చేయలేనంటూ కుండ బద్దలు కొట్టేశారు పవన్.. ఈ వ్యాఖ్యల తర్వాత.. పవన్ కల్యాణ్‌ను కలిసేందుకు చంద్రబాబు రావడం ఆసక్తికరంగా మారింది.జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ విశాఖ పర్యటనలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడం, జనసేన శ్రేణులు.. మంత్రుల కార్లపై దాడి చేశారనే ఆరోపణలతో.. జనసేన కార్యక్రమాన్ని కూడా పోలీసులు అడ్డుకోవడం.. హోటల్‌కే పవన్ పరిమితం కావడం.. విశాఖ నుంచి తిరుగు ప్రయాణంలో ఆంక్షల మధ్య పవన్ కల్యాణ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోవడం లాంటి పరిణామాలపై గుర్రుగా ఉన్నారు జనసేనాని.. విజయవాడ చేరుకున్న తర్వాత వైసీపీపై దుమ్మెత్తిపోశారు.. ఇక, ఇవాళ జరిగిన కార్యక్రమంలో.. వైసీపీ నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.. తనను ప్యాకేజీ స్టార్ అని పిలిస్తే.. చెప్పుతో కొడతానంటూ చెప్పుతీసి మరీ చూపించారు పవన్.. అంతేకాదు.. తన సంపాదన, పన్నుల వివరాలు కూడా వెల్లడించారు.. ఇదంతా అధికార పక్షంపై ఎదురుదాడిగా భావించినా.. బీజేపీతో పొత్తు విషయంలో చేసిన వ్యాఖ్యలే ఇప్పుడు చర్చకు తెరలేపాయి.. ఇదే సమయంలో.. విజయవాడలో పవన్ కల్యాణ్ బస చేసిన నోవాటెల్‌కు వచ్చిన చంద్రబాబు.. ఆయనతో భేటీ అయ్యారు. విశాఖలో చోటు చేసుకున్న ఘటనలపై సంఘీభావం తెలిపేందుకే వచ్చారని చెబుతున్నా.. ఈ భేటీకి రాజకీయం వ్యూహం కూడా ఉందనే చర్చ సాగుతోంది. జనసేనాని, టీడీపీ అధినేత భేటీలో.. మెగా బ్రదర్ నాగబాబు, నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు.మరోవైపు.. బీజేపీ పొత్తుపై పవన్ వ్యాఖ్యల తర్వాత వైసీపీ శిబిరం నుంచి కూడా కౌంటర్ ఇచ్చింది.. ఇంత కాలం ముసుగులో ఉన్నారు.. ఇప్పుడు పవన్ కల్యాణ్ అసలు రంగు బయటపడిందని వ్యాఖ్యానించారు మాజీ మంత్రి పేర్నినాని.. అంటే.. పవన్ తెలుగు దేశం పార్టీకి దగ్గర కావడానికే ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శిస్తున్నారు. గతంలో.. కలిపి పనిచేసిన విధంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకుంటే మంచిదనే భావనలో పవన్ ఉన్నారనే ప్రచారం సాగుతున్నా.. బీజేపీఈవిషయంలోకలిసిరాకపోవడంతో.. బీజేపీతో నడిస్తే.. వైసీపీని ఢీకొట్టడం కష్టమని.. తెలుగుదేశం పార్టీతో జతకడితే.. జగన్ కోటను బద్ధలు కొట్టవచ్చుఅనే ప్లాన్‌లో పవన్ కల్యాణ్ ఉన్నారని విశ్లేషకులు చెబుతున్నమాట.. మరి, ఏపీ రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి..

# బీజేపీకి బూడిద భిక్షమయ్య గౌడ్ రాజీనామా

హైదరాబాద్ అక్టోబర్ 20 ఆలేరు మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్ భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేశారు. ప్రతి ఒక్కరు డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో మాటలు చెప్పడమే తప్ప తెలంగాణ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. బీజేపీలో చేరినప్పటి నుంచి అవమానాలు ఎదుర్కొన్నానని పేర్కొన్నారు. బీజేపీ బీసీల మనోభావాలకు విలువ లేకుండా చేసిందన్నారు. బీజేపీ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తుందని ధ్వజమెత్తారు.భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు చేస్తున్న తీవ్ర అన్యాయాన్ని, వివక్షను చూశాక ఆ పార్టీలో కొనసాగడంలో ఏమాత్రం అర్థం లేదని భావిస్తూ, భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉంటామంటు భారతీయ జనతా పార్టీ చేసిన వాగ్దానాలను నమ్మి ఆ పార్టీలో చేరడం జరిగింది. అయితే మాజీ ఎమ్మెల్యేగా, సీనియర్ నాయకునిగా రాజకీయాల్లో దాదాపు రెండున్నర దశాబ్దాల అనుభవం ఉన్న నాకు ఆ పార్టీలో చేరిన నాటి నుంచి అడుగడుగునా అవమానాలు ఎదురయ్యాయి. పార్టీలో నాలాంటి బీసీ నాయకులను పట్టించుకునే వారే లేరు. పైగా ఈమధ్య కాలంలో పదే పదే తెలంగాణ రాష్ట్రానికి, బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలకు వ్యతిరేఖంగా ఆ పార్టీ తీసుకుంటున్న పలు నిర్ణయాలు ఆ పార్టీలో కొనసాగకుండా చేశాయని ఆరోపించారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి



## -నేడు పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం

## - శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా ప్రాణాలను అర్పించిన పోలీసులకు ఘన నివాళులు

శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అను నిత్యం పోరాడుతున్నారు. మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నామంటే అది పోలీసులు అప్రమత్తంగా ఉ ఒడడం వల్లే. ఉగ్రవాదం, తీవ్రవాదం, అసాంఘిక శక్తుల నుంచి ప్రజలను కాపాడేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. అందుకే పోలీస్ శాఖకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. సంఘవ్యతిరేక శక్తులతో పోరాడుతూ కొందరు పోలీసులు అసువులు బాసారు. అలాంటి అమరుల త్యాగాలు మరువలేనివి. వారిని స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం ( పోలీస్ ఫ్లాగ్ డే) నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 21వ తేదీ పోలీసు శాఖలో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న దినం. భారత చైనా సరిహద్దులోని లడక్ ప్రాంతంలో గల హాట్ స్ప్రింగ్స్ అనే ప్రదేశంలో 1959 అక్టోబర్ 21న చైనా సైనికులు దాడి చేసిన సంఘటనలో 10 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు నేలకొరిగారు. అప్పటి నుంచి వారిని స్మరించుకుంటూ ప్రతి యేటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల స్మారక దినంగా జరుపు కుంటూరు .విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీసు శాఖ పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుంది. విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన వారికి యావత్ పోలీసు శాఖ ఘనంగా నివాళులు అర్పించి, వారి ఆశయ సాధన కోసం పని చేస్తామని ప్రతిన భూనడానికి పోలీసుల అమరవీరుల దినోత్సవం వేదికగా నిలుస్తోంది. పోలీసు అమరవీరుల దినోత్సవ అవిర్భవం ఇలా: పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న జరుపుకుంటారు. భారత్-చైనా సరిహద్దుల్లోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటిబుగ్గ (హాట్ స్ప్రింగ్స్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉంది. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం గా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది. మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూభాలైన లడక్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి. సరిహద్దు భద్రతాదళం, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే మహత్తర బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) బలగాలు నిర్వర్తించేవి. 1959 అక్టోబర్ 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది. ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు. హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా.. పోలీసులు త్యాగాలు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేము, వారిని స్మరించుకోవడం అందరి బాధ్యతనేర పరిశోధన, ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు అజరామమంమన కళ్ల ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు, ఖాకీ డ్రస్ ఖరుకుదనం ఉన్న వెనుకాల ఉన్నది మనిషే కాబట్టి వారందరికీ మర్యాద, గౌరవం, విలువ ఇవ్వాల్సిన అవసరం ఉంది. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నాం వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకిత చేసిన వారందరికీ పాదాభివందనం.

# బ్రౌన్‌కు ప్రాచుర్యం కల్పించిన జానమద్ది



## ఆచార్య దుర్భాక విజయరాఘవ ప్రసాద్

కడప తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ స్మారకంగా గ్రంథాలయా న్ని నిర్మించి బ్రౌన్‌కు తెలుగువారి గుండెల్లో శాశ్వత స్థానం కల్పించిన మహోన్నతవ్యక్తి డా జానమద్ది హనుమచ్చాస్త్రి అని యోగివేమన విశ్వవిద్యాలయం కులసచివులు ఆచార్య ఆచార్య దుర్భాక విజయరాఘవ ప్రసాద్ పేర్కొన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో గురువారం సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపకులు డా జానమద్ది హనుమచ్చాస్త్రి 98వ జయంతి నిర్వహించబడిరది. కార్యక్రమంలో ముందుగా యోగివేమన విశ్వవిద్యాలయం కులసచివులు ఆచార్య దుర్భాక విజయ రాఘవ ప్రసాద్, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధనకేంద్రం బాధ్యులు డా మూల మల్లికార్జున రెడ్డి, పరిశోధన కేంద్రం సిబ్బంది కలసి పరిశోధన కేంద్రం ప్రాంగణంలోని డా జానమద్ది హనుమచ్చాస్త్రి కాంస్యవిగ్రహానికి, సమావేశమందిరంలోని జానమద్ది చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళు ల ర్పించారు. ఆ తర్వాత యోగివేమన విశ్వవిద్యాలయం కులసచివులు ఆచార్య దుర్భాక విజయరాఘవ ప్రసాద్ మాట్లాడుతూ కడప నగరంలో సి.పి.బ్రౌన్ సాహిత్యయు జ్ఞం జరిపిన ప్రదేశంలో తెలుగు నేలలోనే మొట్టమొదటగా బ్రౌన్ స్మారక భవనాన్ని నిర్మించడం విశేషమని, జానమద్ది హనుమచ్చాస్త్రి పాఠశాల విద్యార్థులు మొదలుకొని సమాజంలోని ఉదార హృదయులైన దాతలెందరినో ఈ గ్రంథాలయ నిర్మాణమనే మహాయజ్ఞంలో భాగస్వాములను చేశారని, ఎందరెందరో సాహితీవేత్తల నుండి అరుదైన అనేక గ్రంథాలు సేకరించి, బ్రౌన్ గ్రంథాలయాన్ని ఒక గొప్ప విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దారని అన్నారు. గ్రంథాలయ నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన సి.ఆర్.కృష్ణస్వామి, సి.కె.సంపత్ కుమార్ ఔదార్యాన్ని తప్పక స్మరించుకోవాలని అన్నారు. జానమద్ది ఉపాధ్యాయుడుగా రాయదుర్గం సమీపంలోని కన్నడ ప్రాంతంలో పనిచేస్తున్నప్పుడు, వయోజన విద్యా డైరెక్టరుగా ఉన్న ప్రముఖ గ్రంథాలయోద్యమ నాయకులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు అక్కడి ప్రజలను చైతన్యపరచడానికి వచ్చారని, ఆయన తెలుగులో చెప్పిన ప్రసంగాలను శాస్త్రి కన్నడంలోకి అనువదించేవారని, ఆ సందర్భంలో శాస్త్రి ఆయనచే చాలా ప్రభావితమయ్యారని, కారణంగానే ఆ తర్వాత ఆయన సి.పి.బ్రౌన్ గ్రంథాలయ నిర్మాణాన్ని చేపట్టారని అన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధనకేంద్రం బాధ్యులు డా మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ డా జానమద్ది హనుమచ్చాస్త్రి బహుభాషావేత్త అని, ఆయనకు తెలుగుతో పాటు కన్నడం, సంస్కృతం, ఆంగ్లం, హిందీ భాషల్లో ప్రావీణ్యం ఉండడం వల్లనే ఆయన పలురకాల రచనలు చేయగలిగారని అన్నారు. బ్రౌన్ గ్రంథాలయం నిర్మాణం కోసం, దానిని జ్ఞానభాండారంగా తీర్చిదిద్దడం కోసం జానమద్ది ఆమరణాంతం పరిశ్రమించారని, అందువల్లనే ఆయన బ్రౌన్‌శాస్త్రిగా కీర్తింపబడుతున్నారని అన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధనకేంద్రం సహాయ పరిశోధకుడు డా. చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ డా జానమద్ది హనుమచ్చాస్త్రి ఓర్పు, సహనం, పట్టుదల కలిగినవారని, అందువల్లనే ఆయన ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని, ఎందరినో కూడగట్టుకొని జాతికి ఉపకరించేలా మహోన్నతమైన గ్రంథాలయాన్ని నెలకొల్పి తన జన్మను ధన్యం చేసుకున్నారని అన్నారు. గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు మాట్లాడుతూ తనకు జీతం, జీవితం ఇచ్చిన దైవసమానులు హనుమచ్చాస్త్రి అని అన్నారు. మరో గ్రంథపాలకులు జి.హరిభూషణ్ రావు మాట్లాడుతూ జానమద్ది క్రమశిక్షణకు, సమయపాలనకు ఆదర్శణీయులని,ఆయనద్వారాఆ విలువల్ని తాను జీవితంలో అలవాటుచేసు కున్నానని అన్నారు. డా.వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ ఒక రచయితకు రచన ఏవిధంగాచేయాలోమార్గదర్శకంచేయడంలో హనుమచ్చాస్త్రి ముందుంటారనిఅన్నారు.కార్యక్రమంలో పరిశోధన కేంద్రం సిబ్బంది జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, మౌనిక, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణకారుల అభివృద్ధిలో భాగస్వామినవుతా

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నర్సాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు

నరసాపురం అక్టోబర్ 20 నరసాపురం నియోజకవర్గం లో స్వర్ణకారుల కుటుంబాలకు అభివృద్ధిలోని, సంక్షేమంలోని అండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసాదరాజు గారు అన్నారు. స్థానిక విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపంలో ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణ కార్య సంఘ అధ్యక్షులు కర్రి వేణు మాధవ్ అధ్యక్షతన బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే 36 మాది స్వర్ణకారులకు రూ. 1 కోటి 15 లక్షల రూపాయలు ప్రధానమంత్రి నరేంద్ర మోడి ముద్ర లోన్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయినారు. ఈ సందర్భంగా ముదునూరు ప్రసాదరాజు మాట్లాడుతూ అభివృద్ధి పనులపై విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార కుటుంబాలకు అండగా ఉంటానని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాలు ప్రక్కన స్థలానికి సహకరిస్తానని, ఃఅల అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు.. సభ కు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘ అధ్యక్షులు కర్రి వేణు మాధవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి ముద్ర లోన్స్ స్వర్ణకార అభివృద్ధికి బాటలుగా మారాయని బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు 2017 లో ఇండియన్ బ్యాంక్ వారు 2021 లో 14 పట్టణాలలో ముద్ర లోన్స్ ఇప్పటికే పంపిణీ చేయడం జరిగిందని లోన్లు తీసుకున్న స్వర్ణకారులు 96% నెలసరి వాయిదాలు జమ చేయడంతో అన్ని బ్యాంక్ లు స్వర్ణకారులకు లోన్స్ ఇచ్చే పరిస్థితి త్వరలో ఆసన్నమవుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు ద్వారా లబ్ధిదారుల వాటా 10% రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ద్వారా ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేసినారు. ఈ సంధర్భంగా స్థానిక స్వర్ణకార అధ్యక్షులు కొమ్మోజు తాయి వెంకటరత్నం, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, కణితి నాగ వెంకట రమేష్ బాబు ఉమ్మడి జిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి నల్లగొండ వెంకట రామకృష్ణ లకు నరసాపురం బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వై. వెంకటేష్ గారు 1 కోటి 17 లక్షల చెక్కును ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసాదరాజు, రాష్ట్ర స్వర్ణకార సంఘ అధ్యక్షులు కర్రి వేణుమాధవ్ చేతుల మీదుగా చెక్కు విడుదల చేసినారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా స్వర్ణకార సంఘ కన్వీనర్ పొన్నాడ బ్రహ్మానందం, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి ముంగండ శివగణేష్, రాష్ట్ర స్వర్ణకార సంఘ నాయకులు, కొడమంచిలి ఉపసర్పంచ్ ములగాడ వరప్రసాద్, స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి దువ్వాడ ప్రసాద్ , విశ్వబ్రాహ్మణ ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోపి శ్రీనివాస్, స్వర్ణకార సంఘం కోశాధికారి పట్నాల రమేష్, విశ్వ బ్రాహ్మణ సంఘ కోశాధికారి కర్రి నాగ మల్లేష్ విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు కొమ్మోజు మోహన వెంకట రత్నం, గోపాస్న వెంకటరమణ, తమరి రాఘవాహకారయులు, కిల్లాడ వెంకట శ్రీనివాస్, మొగడా సత్యనారాయణ, మారోజు వెంకటరమణ, చింతాడ సతీష్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఒకేసారి 36 ఉపగ్రహాలను పంపనున్న ఇస్రో

నెల్లూరు, అక్టోబరు 20, ఈనెల 23వ తేదీ భారతీయ అంతరిక్ష సంస్థ ఇస్రో రికార్డు స్థాయిలో భారీ ప్రయోగానికి సిద్ధమైంది. బ్రిటిష్ స్టార్టప్ 'వన్ వెబ్' సంస్థకు చెందిన 36 బ్రాడ్ బ్యాండ్ శాటిలైట్లను అంతరిక్షంలోకి ప్రయోగించనుంది. లాంచ్ వెహికల్ మార్క్ 3 ద్వారా ఉపగ్రహాలు ప్రయోగించేందుకు ఇస్రో సిద్ధం అవుతోంది. ఏపీలోని శ్రీహరికోట షార్‌లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఈనెల 22న అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ప్రయోగం జరగనుంది. లాంచ్ వెహికల్ మార్క్ 3ని గతంలో జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ 3 అని పిలిచేవారు. 36 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి చేర్చడం ద్వారా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ భారీగా వాణిజ్య లాభాలు ఆర్జించడానికి అవకాశం ఉంది.ఈ మేరకు 36 ఉపగ్రహాల ప్రయోగానికి వన్ వెబ్, ఎన్ఎస్ఐఎల్ మధ్య ఒప్పందం కుదిరింది.

# గంటల్లో చోరీ సొత్తు రికవరీ

నర్సీపట్నం అనకాపల్లి జిల్లా నర్సీ పట్నంలో 24 గంటలు గడవక ముందే చోరీ సొత్తును రికవరీ చేశారు. నర్సీప ట్నం టౌన్ పోలీస్.నర్సీపట్నంలో మంగళవారం తెల్లవారుజామున భారీ దొంగతనం జరిగింది. రామారావుపేట లో నివసించే లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ పశు గణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ దస్త్రాల రాఘవేంద్రరావు ఇంట్లో దొంగలు చొరబడి బీరువాలో ఉన్న 16. 5 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యా దు చేయడం జరిగింది. దీనిపై సీఐ నమ్మి గణేష్ దర్యాప్తు ప్రారంభించి 34 తులాల బంగారం 20 వేల రూపాయలు నగదు ఒక సెల్ ఫోన్ కంప్యూటర్ టాబు రికవరీ చేసి ముద్దాయిని అరెస్టు చేశారు.

# బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించడానికే పరిమితమైన సీపీఐ జాతీయ మహాసభలు




## రాజకీయ విశ్లేషకులు పెదవి విరుపు

విజయవాడ అక్టోబర్ 20 కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) జాతీయ మహాసభలు విజయవాడలో ఐదు రోజులపాటు భారీ ఎత్తున జరిగిన సంగతి తెలిసిందే. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతమున్న డి.రాజానే తిరిగి ఎంపికయ్యారు. కాగా వచ్చే ఏడాది డిసెంబర్లో తెలంగాణ అసెంబ్లీకి 2024 ఏప్రిల్లో ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి ఎన్నికల్లో పొత్తులు గెలుపు వ్యూహాలపై చర్చించకుండా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించడానికే సీపీఐ నేతలు పరిమితమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రస్తుతం జరిగిన సీపీఐ జాతీయ మహాసభలను విశ్లేషిస్తున్న రాజకీయ విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. గతంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీలు కొన్ని స్థానాల్లో చాలా బలంగా ఉండేవి. ఆ స్థానాల్లో ఆ పార్టీలు తప్ప మరో పార్టీ గెలవలేదనే టాక్ ఉండేది. ఇలాంటివాటిలో విజయవాడ మంగళగిరి రంపచోడవరం గోపాలపురం తదితర స్థానాలు ఉండేవి. అయితే కాలక్రమేణా ఇక్కడ అవి బలాన్ని పోగొట్టుకున్నాయి.ప్రస్తుతం సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా రామకృష్ణ జాతీయ కార్యదర్శిగా నారాయణ ఉన్నారు. వీరు ప్రజా సమస్యలపైనే బాగానే పోరాటం చేస్తున్నారనే పేరు తెచ్చుకున్నారని చెబుతున్నారు. అయితే పార్టీని బలోపేతం చేయడంలో వెనుకబడ్డారని అంటున్నారు. కేవలం ప్రధాని నరేంద్రమోడీ బీజేపీపై విమర్శలకే పరిమితమవుతున్నారని అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం తెలంగాణలో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కమ్యూనిస్టు పార్టీలకు స్నేహహస్తం చాచారు. ఈ నేపథ్యంలో అక్కడ వచ్చే ఎన్నికల్లో సీపీఐకి కొన్ని స్థానాలు కేటాయించే అవకాశం ఉంది.అదేవిధంగా ఏపీలో టీడీపీ?జనసేన పార్టీల మధ్య పొత్తు కుదిరితే కమ్యూనిస్టులు కూడా అందులో చేరాలని చూస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే చంద్రబాబు?పవన్ కల్యాణ్ భేటీపై రామకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ?జనసేన మధ్య పొత్తు కుదిరితే మంచిదే అని వ్యాఖ్యానించారు. తద్వారా తమ మద్దతు ఎటువైపో తేల్చిచెప్పేశారు.అలాగే మూడు రాజధానుల అంశానికి సంబంధించి సీపీఐ జగన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ వస్తోంది. తమ మద్దతు అమరావతికి మాత్రమే అని తేల్చిచెప్పింది. అమరావతి రైతులు ప్రస్తుతం చేస్తున్న పాదయాత్రకు మద్దతు కూడా ప్రకటించింది.తెలంగాణలో కేసీఆర్ స్నేహహస్తం చాచడంతో అక్కడ పుంజుకునే అవకాశం ఉందని సీపీఐ భావిస్తోంది. అలాగే ఏపీలోనూ టీడీపీ?జనసేన పొత్తు కుదిరితే వాటితో చేరి బలపడాలని సీపీఐ భావిస్తోందని చెబుతున్నారు.అయితే.. ఇక్కడ అనుసరించబోయే వ్యూహాన్ని కూడా చెప్పి ఉంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తమ పొత్తు ఎవరితో అనేది చెప్పి ఉంటే బాగుండేదని అంటున్నారు.

# జగనన్న కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి



నంద్యాల అక్టోబర్ 20 ( విభారె) స్థానిక నంద్యాల పట్టణంలోని, ఎమ్మెల్యే ఆఫీసు నందు సీపీఎం పార్టీ నంద్యాల మండలం లోని అన్ని గ్రామాలలోని జగనన్న కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ,నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.సీపీఎం పార్టీ నంద్యాల మండల కమిటీ అధ్వర్యంలో సీపీఎం పార్టీ నంద్యాల మండల కార్యదర్శి ఆ. సద్దాం హుస్సేన్ మండల నాయకులు షేక్ హుస్సేన్ వలి, బండి రత్నమయ్య,ముల్లయూసబ్, శ్రీనివాస గౌడు,చెరకు కృష్ణ పాల్గొనడం జరిగింది.ఆ. సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ,నంద్యాల మండలం లోని అన్ని గ్రామాలలోని జగనన్న కాలనిలు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అలాగే ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఐదు సెంట్ల స్థలం ఇవ్వాలని, ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల భూమి పంపిణీ చేయాలని అలాగే చాపిరేవుల గ్రామంలో 25 మందికి ఇళ్ల పట్టాలు (తోగడి చౌడు మెట్ట దగ్గర )ఇచ్చారు. అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించాలని, కానాల, ఊర్మపురం, బిల్లాలాపురం, పొన్నపురం, కాలనీ అయ్యాలురు, భీమవరం,పొలురు గ్రామాల లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నాము.

# మున్సిపల్ కమిషనర్ సెలవు పెడితే సెల్ ఫోన్ ఎవరివద్ద ఉండాలి....

**ప్రజాప్రతినిధి ఫోన్ చేయడంతో బయటపడ్డ సెల్ ఫోన్ భాగోతం....**
**కమిషనర్ సెల్ అటెండర్ వద్ద ఉండడంతో అసహనం వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధి.**

నంద్యాల అక్టోబర్ 20 ( విభారె) నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి సెలవుపై వెళుతూ సెల్ ఫోన్ అధికారులకు ఇవ్వకుండా అటెండర్ వద్ద పెట్టిపోవడంతో ఓ ప్రజాప్రతినిధి అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.ఉన్నతాధికారి సెలువుపెట్టివెలితే ప్రభుత్వానికి చెందిన సెల్ ఫోన్ ను ద్వితీయ స్థాయి అధికారికి అప్పజెప్పడం ఆనవాయితీ.ఇందుకు విరుద్ధంగా అటెండర్వద్ద సెల్ ఫోన్ పెట్టి పోవడం ఎంతవరకు న్యాయం.వివరాల్లోకి వెళితే నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవి చంద్ర రెడ్డి సొంత పనులపై 20,21,22 తేదీలు సెలువుపెట్టారు.23 ఆదివారం,24 దీపావలి సెలవు కావడంతో 5 రోజులు కమిషనర్ అందుబాటులు వుండరు.ఈ నేపథ్యంలోనే కమిషనర్ కు ప్రభుత్వం కేటాయించిన సెల్ ఫోన్ ను మరొక అధికారికి ఇవ్వకుండా అటెండర్కు ఇచ్చిపోయారు.ఈ విషయం తెలియని ఓ ప్రజాప్రతినిధి గురువారం కమిషనర్ సెల్ కు ఓఫ్పన్ చేయడం,అటెండర్ ఫోన్ ఎత్తడంతో వ్యవహారం బయటపడింది.ఆశికరులకు ఇవ్వకుండా అటెండర్ వద్ద సెల్ ఫోన్ ఉండడంతో సదరు ప్రజాప్రతినిధి అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.ఆళ్లగడ్డలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్న కార్యక్రమంలో నంద్యాలకు చెందిన ఓ చిన్నారి ఆరోగ్య విషయంలో సీఎం ను సహాయం కోరడంతో పెద్ద మనసుచేసుకొని ఆ చిన్నారికి సహాయం అందిస్తానని మాట ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే మాట తప్పని ముఖ్యమంత్రి వెంటనే ఆ చినబరి కుటుంబానికి చెక్కు ను పంపించారు.చెక్కును కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ తదితరులు అందజేయాల్సివుండగా కమిషనర్ దుమ్మా కొట్టడంతో ఉన్నతాధికారులు ఆయనపై సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తుంది.మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు అధికారులపై సీరియస్ గా మాట్లాడటం,ఇటీవల ఓ కౌన్సిలర్ ను సీరియస్ గా మాట్లాడినట్లు తెలుస్తుంది.ఈ కమిషనర్ మా కొద్దు బాబోయ్ అంటున్న కొందరు మున్సిపల్ సిబ్బంది.పనిచేసే వారిని బదిలీ చేయించి,ఏరి తెచ్చుకుంటే పరిస్థితి ఇలాగే ఉంటుంది మరి.

# వ్యవసాయ శాఖ కార్యాలయానికి దారి చూపండి మహాప్రభో.....

**నడిచేందుకు వీలు లేకుండా మురుగునీరు...**
**.ఏవో కార్యాలయం శిథిలావస్థలో....**
**.రైతు భరోసా కేంద్రంలో విధులు....**
**కలెక్టర్ కార్యాలయంకు కూతవేటు దూరంలోవున్నా ఫలితం లేదు.**



నంద్యాల అక్టోబర్ 20( విభారె) జిలా కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న వ్యవసాయ శాఖ ఏవో కార్యాలయంకు దారి చూపండి మహాప్రభో అంటూ రైతన్నలు కోరుతున్నారు.ఏవో కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రస్తుతం విధులు రైతు భరోసా కేంద్రంలో నిర్వహిస్తున్నారు.గత వారంలో కురిసిన వర్షాలకు ఏవో కార్యాలయం కు వెళ్లే రహదారి మురుగునీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

# వాల్మీకి బోయ బొంతు కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుట కొరకై ఇచ్చిన 52 జీవోను దగ్ధం చేసిన గిరిజన సంఘాలు




డోన్ అక్టోబర్ 20 ( విభారె)డోన్‌లో అంబేద్కర్ విగ్రహం దగ్గర ముఖ్యమంత్రి గారు వాల్మీకి బోయ వంతు కులాలను ఎస్టీ జాబితాలో మూడు నెలల్లో కమిటీ నివేదించాలని 52 జీవో ఇవ్వడం జరిగింది దీన్ని నిరసిస్తూ జీవో నెంబర్ 52 లో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మోట రాముడు ఆంధ్ర ప్రదేశ్ ఎరుకల హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మెడ సారి గోపాలు ఏర్పుల హక్కుల పోరాట సమితి డోన్ సెక్రటరీ చౌట రామయ్య గిరిజన సంఘాలు జీవోను కాల్చి వేయడం జరిగినది ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని మానుకోవాలి లేదంటే రాబోయే ఎలక్షన్లలో రాజకీయ నిరుద్యోగుల ఉండిపోతారు గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు గిరిజనుల జోలికి వచ్చినందుకు ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి పోవడం జరిగింది అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన కులాలను ఆరు శాతం రిజర్వేషన్లు ఉన్న కులాలలో ఎలా చేస్తారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజనుల జనాభా 70 లక్షలు జనాభా ఉన్నది ముఖ్యమంత్రి గారు గమనించకుండా మాట ఎలా ఇస్తారు ఎవరు ఇచ్చిన అధికారమని మేము ప్రశ్నిస్తున్నాం గిరిజనులకు ఎస్టీ సబ్ప్లాన్ నిధులు గిరిజనులకు సంక్షేమం కొరకు ఖర్చు పెట్టడం చేత కాదు గాని ఇతర కులాలు బిబి చేరుస్తానని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ఓటు



బ్యాంకు కొరకు మాట్లాడుతున్నారు గిరిజనుల జోలికి ఎవరొచ్చినా ఖబడ్దార్ గిరిజనులు మైదాన ప్రాంతంలో రాజకీయంగా ఎదగాలని ప్రయత్నం చేసే సమయంలో వాల్మీకులు ఎస్టీ లో చేరుతానని ముఖ్యమంత్రి గారు కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు

# 'కాంతార' కొత్త పాఠాలు నేర్పుతోందా?




కన్నడ సినిమా కొత్త పాఠాలు నేర్పుతోందా? అంటే అది సాధిస్తున్న విజయం అవుననే సంకేతాల్ని అందిస్తోంది. అంతే కాకుండా ఈ మూవీ పలు భాషల్లో రికార్డు స్థాయి వసూళ్లని రాబడుతున్న నేపథ్యంలో పలువురు సినిమాపై ప్రశంసల వర్షం కురిపిస్తూనే సినిమా అంటే భారీ సెట్టింగులు సూపర్ స్టార్స్ భారీ నిర్మాణ విలువలు అద్భుతమైన వీఎఫ్ ఎక్స్ వంటివే ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పిస్తాయని సినిమా వాళ్లందరూ ఓ నిర్ణయానికి వచ్చిన వేళ ఎలాంటి అగ్రతారాగణం లేకుండా తెరకెక్కిన చిన్న చిత్రం 'కాంతారా' భారీ చిత్రాల రికార్డ్స్ ని బ్రేక్ చేసి మేకర్స్ కి సరికొత్త పాఠాలు నేర్పుతోందని కామెంట్ లు చేస్తున్నారు.శాండల్ వుడ్ లో మాత్రమే కాకుండా టాలీవుడ్ లోనూ 'కాంతార' సంచలనాలు సృష్టిస్తోంది. ఇందులో నటించిన కన్నడ నటుడు రిషబ్ శెట్టి పెద్ద స్టార్ కాదు. మిగతా పాత్రల్లో నటించిన వాళ్లలో పెద్దగా పేరున్న వారు కూడా లేరు. భారీ సెట్ లు లేవు భారీ బడ్జెట్ కూడా కాదు. కానీ బలమైన కథతో అన్ని వర్గాల భాషల ప్రేక్షకుల్ని కట్టిపడేసే ఎమోషన్స్ తో ఈ మూవీని రూపొందించారు. అదే ఇప్పుడు 'కాంతార'ని దేశ వ్యాప్తంగా వైరల్ అయి సరికొత్త చర్చకు తెర తీసేలా చేస్తోంది.మెగా బడ్జెట్ చిత్రాలు మాత్రమే జనాలను థియేటర్లకు జనాలని రప్పిస్తాయనే అపోహను తొలగించి సరికొత్త చర్చకు తెర తీస్తోంది. ఈ సినిమా సాధిస్తున్న అనూహ్య విజయం పలు ఇండస్ట్రీలకు పెద్ద గుణ పాఠంగా మారినట్టుగా పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదిగా సంచలన వ్యాఖ్యలు చేస్తూ 'కాంతార' టీమ్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు. కరోనా తరువాత ఒక సినిమా ప్రేక్షకుడు చూసే థోరణి మారిపోయింది.గతంలో ఏ సినిమా గురించి పొగడ్తల వర్షం కురిపించని ప్రముఖులంతా 'కాంతార'పై ప్రశంసలు కురిపిస్తుండటంతో సినిమా దేశ వ్యాప్తంగా చర్చినీయాంశంగా మారుతోంది. ఇప్పటికే రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి సంచలనం సృష్టిస్తున్న ఈ మూవీ తెలుగులో మొదటి రోజే రికార్డు స్థాయి ఓపెనింగ్స్ ని సొంతం చేసుకోవడంతో ట్రేడ్ వర్గాలు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పక్కా కన్నడ నేటివిటీతో రూపొందిన ఈ మూవీ ఉత్తరాదిలోనూ సత్తా చాటుతూ భారీ వసూళ్ల దిశగా పయనిస్తోంది.చిన్న సినిమాగా విడుదలైన ఈ మూవీ పలు ప్రశ్నలని సంధిస్తూ మేకర్స్ కి సరికొత్త పాఠాలు నేర్పుతుండటం విశేషం. భారీ స్టార్లుంటే.. తెలిసిన నటుడుంటేనే జనాలు సినిమాకు వస్తారనే ట్రెండ్ కు చరమగీతం పాగుతూ మనసుకు నచ్చే కథ కదిలించే భావోద్యేగాలుంటే దాన్ని జనాలు నెత్తిన పెట్టుకుంటారని 'కాంతార' మరో సారి నిరూపించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# పాన్ ఇండియాని ఒక్క మాటలో తీసి పారేసిన తమన్నా



ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ డమ్ గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. బాహుబలి సంచలన విజయంతో ప్రభాస్ ని పాన్ ఇండియన్ స్టార్ అని పిలిచారు. బాహుబలి ఫ్రాంఛైజీతో దాదాపు 2000 కోట్లు కొల్లగొట్టిన స్టార్ గా ప్రభాస్ స్టార్ డమ్ గురించి దేశవిదేశాల్లో మార్మోగింది. ఆ తర్వాత కేజీఎఫ్ ఫ్రాంఛైజీతో యష్ బృందం ఏకంగా 1000 కోట్ల క్లబ్ లో ప్రవేశించగా.. ఆర్.ఆర్.ఆర్ చిత్రంతో రాజమౌళి మరోసారి 1000 కోట్ల క్లబ్ ని రిపీట్ చేసాడు. ఈ సినిమాతో యంగ్ టైగర్ ఎన్టీఆర్.. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా పాన్ ఇండియా స్టార్లుగా అవతరించారు. తెలుగు స్టార్ల ఎదుగుదల పాన్ ఇండియా స్టార్ డమ్ ఖాన్ ల త్రయానికి కూడా ఇంకా డైజెస్ట్ కాలేదు. బచ్చన్ లు రోషన్ లు కపూర్లకు కూడా సౌత్ లో అసలేం జరుగుతోందో అర్థం కాలేదు.ఇలాంటి కన్ఫ్యూజన్ లో ఇప్పుడు హిందీ తారలంతా సౌత్ డైరెక్టర్లు సౌత్ స్టార్లతో కలిసి మల్టీస్టారర్లను ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల పూర్తిగా సౌత్ ట్యాలెంట్ పైనే ఖాన్ లు సైతం డిపెండ్ అయిపోయారు. ఇక్కడి వారిని పిలిచి మరీ అవకాశాలిస్తున్నారు. అయితే ఇలాంటి సమయంలో తమన్నా చేసిన ఒక వ్యాఖ్య దుమారం రేపింది.అసలు పాన్-ఇండియా స్టార్ డమ్ అనేది అమితాబ్ బచ్చన్- షారుఖ్ ఖాన్ లతో ముగిసింది అని మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా కామెంట్ చేయడం హాట్ టాపిక్ గా మారింది. అసలు పాన్ ఇండియా అనేదే పెళుసైన పదం అంటూ అసహ్యం వ్యక్తం చేసింది. తమన్నా భాటియా పాన్-ఇండియా స్టార్ డమ్ అనే భావనపై తన మనసులోని మాటను అస్సలు దాచుకోలేదు. దీనిపై బహిరంగంగా వ్యాఖ్యానించింది.ప్రాంతీయ చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తమన్నా భాటియా హిందీ చిత్ర పరిశ్రమలోను సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ తో కలిసి తమన్నా నటించిన బాహుబలి రికార్డులు బ్రేక్ చేసి సంచలనం సృష్టించింది. అత్యంత ప్రజాదరణ పొందిన పాన్-ఇండియా చిత్రాలలో ఒకటిగా నిలిచింది. బాహుబలి ఫ్రాంఛైజీ ఏకంగా 2200 కోట్లు వసూలు చేయడం ఒక సంచలనం. ఈ రోజు తమన్నాను పాన్-ఇండియా స్టార్ అని పిలుస్తున్నారంటే దానికి కారణం బాహుబలిలో అవంతిక పాత్ర. కానీ పాన్ ఇండియా స్టార్ డమ్ గురించి ప్రస్థావిస్తూ తమన్నా కేవలం అమితాబ్- షారూఖ్ తోనే అది అంతమైంది అని అనడం ఆశ్చర్యపరిచింది.అయితే తమన్నా ఉద్దేశంలో అమితాబ్ బచ్చన్- షారూఖ్ లను మించిన 'పెద్ద స్టార్స్' లేరనే భావన బయటపడింది. ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ "స్టార్ డమ్ ఆలోచన మారిందని నేను భావిస్తున్నాను. బిగ్గెస్ట్ స్టార్ అనే కాన్సెప్ట్ ఉందని నేను అనుకోను. నేను చెప్పేది ఏమంటే.. అది షారుఖ్ ఖాన్ మిస్టర్

# సామ్ కు పాన్ ఇండియా స్టార్ డమ్ రావాలంటే..?

దక్షిణాదిలో అగ్ర కథానాయికగా రాణించిన సమంత రూత్ ప్రభు.. ఇప్పుడు బాలీవుడ్ లో పాగా వేయడానికి ప్లాన్స్ వేస్తోంది. ఇప్పటికే 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్ తో సామ్ నార్త్ ఆడియన్స్ దృష్టిని ఆకర్షించింది. అలానే 'పుష్ప' సినిమా విజయం సాధించడంతో.. ఊ అంటావా మావా అంటూ ఐటమ్ సాంగ్ తో ఉత్తరాదిని ఊపేసింది.ఈ నేపథ్యంలో సమంతను హిందీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నేరుగా హిందీ సినిమా చేయకపోయినా.. ఆమెకు ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉంది. కాకపోతే దాన్ని కాపాడుకోడానికి సరైన ప్లానింగ్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది.సామ్ ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లో భాగమైంది. ఇప్పటికే 'యశోద' ఒ 'శాకుంతలం' వంటి రెండు పాన్ ఇండియా సినిమాల షూటింగ్స్ పూర్తి చేసింది. ఇందులో 'యశోద' మూవీ రిలీజ్ కు రెడీ అయింది. 2022 నవంబర్ 11న వరల్డ్ వైడ్ గా థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.'యశోద' అనేది సైన్స్ ఫిక్షన్ కథాంశంతో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్. ఇందులో సమంత ఒక గర్భిణీ స్త్రీ పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ - గ్లింప్స్ మరియు టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించాయి. శ్రీదేవి మూవీస్ పతాకంపై దర్శక ద్వయం హరి ఒ హరీష్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.ఈ చిత్రాన్ని తెలుగు తమిళం హిందీ మలయాళం కన్నడ భాషల్లో ఏకకాలంలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ధృవీకరించారు. 'యశోద' తో పాన్ ఇండియా స్థాయిలో సామ్ ఎలాంటి ప్రభావం చూపిస్తుందో అని అందరూ నిశితంగా గమనిస్తారు. అందుకే ఈ సినిమా సక్సెస్ ఆమెకు కీలకమని చెప్పాలి.సమంతకు పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్నప్పటికీ.. అన్ని భాషల్లో విజయాన్ని అందించాల్సిన అవసరం ఉంది. ఇది నిజంగా ఆమె స్టార్ డమ్ కి పెద్ద పరీక్ష అని చెప్పాలి. ఈ సినిమా జాతీయ స్థాయిలో అందరిని మెప్పించగలిగితేనే.. 'శాకుంతలం' సినిమాకు మార్గం సుగమం అవుతుంది. అంతేకాదు వచ్చే ఏడాది స్ట్రెయిట్ బాలీవుడ్ ఎంట్రీ సాఫీగా సాగుతుంది.స్టార్ హీరోయిన్ తాప్సీ పన్ను హోమ్ ప్రొడక్షన్ లో సమంత ఓ హిందీ ప్రాజెక్ట్ కమిట్ అయిందని స్పష్టత వచ్చేసింది. ఇదే క్రమంలో ఆయుష్మాన్ ఖురాన్ - అక్షయ్ కుమార్ వంటి బాలీవుడ్ స్టార్స్ తో స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. అలానే రాజ్ ఒ డీకే దర్శకత్వంలో వరుణ్ ధావన్ తో కలిసి ఓ వెబ్ సిరీస్ చేయనుంది.ఇక సౌత్ లో విజయ్ దేవరకొండ సరసన 'ఖుషి' అనే రొమాంటిక్ మూవీలో సమంత హీరోయిన్ గా నటిస్తోంది. తమిళ్ లోనూ రెండు ప్రాజెక్ట్స్ చర్చల దశలో ఉన్నట్లు టాక్. వీటన్నింటిని కంటే ముందుగా ఆమె పేరు మీదుగానే మార్కెట్ చేయబడుతున్న 'యశోద' సినిమా హిట్ అవ్వాల్సి అవసరం ఉంది. మరి ఈ సినిమా అన్ని భాషల్లోనూ విజయం సాధించి సామ్ కు పాన్ ఇండియా స్టార్ డమ్ ని తెచ్చిపెడుతుందేమో చూడాలి.



# 'అలా అయితే అక్టోబరు 23న ఇండియాతో పాక్ మ్యాచ్ ఆడదు'



ఆసియా కప్-2023 నేపథ్యంలో భారత్- పాకిస్తాన్ మ్యాచ్ గురించి బీసీసీఐ కార్యదర్శి, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు జై షా చేసిన వ్యాఖ్యలపై క్రీడా వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.ఈ ప్రతిష్టాత్మక టోర్నీని పాక్ వేదికగా నిర్వహించేందుకు నిర్ణయం జరిగినట్లు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే, జై షా మాత్రం ఈ ఈవెంట్ కోసం టీమిండియా పాకిస్తాన్‌కు వెళ్లదని స్పష్టం చేశాడు.తటస్థ వేదికపైనే నిర్వహిస్తామని పేర్కొన్నాడు. జై షావ్యాఖ్యలపై స్పందించిన పీసీబీ.. ఏసీసీ అధ్యక్షుడి తీరు తమను నిరాశకుగురిచేసిందంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇక ఈ విషయంపై పాక్ మాజీ క్రికెటర్లు కమ్రాన్ అక్మల్, యూనిస్ ఖాన్ తాజాగా స్పందించారు.ఏ ఐసీసీ ఈవెంట్‌లోనూ ఆడదు.. అక్టోబరు 23న కూడాఏఆర్‌వై న్యూస్‌తో కమ్రాన్ మాట్లాడుతూ.. "జై షా నుంచి ఈ ప్రకటన ఊహించలేదు. ఇటీవల ముగిసిన ఆసియా కప్ టోర్నీలో భాగంగా ఆయన మ్యాచ్ వీక్షించేందుకు వచ్చారు. అయితే, కేవలం రాజకీయాలకే ఆయన పరిమితం అయినట్లు అనిపిస్తోంది. క్రీడల్లోకి రాజకీయాలను లాగాల్సిన పనిలేదు.ఒకవేళ ఆసియా కప్-2023 గనుక పాకిస్తాన్‌లో జరుగకపోతే.. ఇండియాతో ఇకపై పాక్ ఆడబోదు. ఐసీసీ ఈవెంట్లు అయినా సరే ఇండియాతో మ్యాచ్ ఆడదు. ఆసియా కప్ వరకు ఆగాల్సిన పనిలేదు.. అక్టోబరు 23 నాటి మ్యాచ్‌లో పాక్ ఇండియాతో ఆడదు" అంటూ వ్యాఖ్యానించాడు.ఒప్పుకొనే ప్రసక్తే లేదుఇక యూనిస్ ఖాన్ స్పందిస్తూ.. "పాకిస్తాన్‌కు రావొద్దన్న నిర్ణయానికే బీసీసీఐ గనుక కట్టుబడి ఉంటే.. పాకిస్తాన్ కూడా వచ్చే ఏడాది వన్డే వరల్డ్‌కప్ కోసం ఇండియాకు ఎళ్లదు. అంతేకాదు తటస్థ వేదికపై ఆసియా కప్ నిర్వహణకు కూడా అంగీకరించదు" అని చెప్పుకొచ్చాడు.కాగా టీ20 వరల్డ్‌కప్-2022లో భాగంగా ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా అక్టోబరు 23న భారత్- పాక్ మధ్య మ్యాచ్‌కు షెడ్యూల్ ఖరారైన విషయం తెలిసిందే. ఇక పీసీబీ, పాక్ మాజీ ప్లేయర్ల వ్యాఖ్యలపై స్పందించిన టీమిండియా ఫ్యాన్స్.. "తాటాకు చప్పుళ్లకు బెదిరే ప్రసక్తే లేదు. ఇండియాతో ఆడకపోతే నష్టపోయేది పాక్ జట్టే!" అంటూ తమదైన శైలిలో కామెంట్లు చేస్తున్నారు.

## జోష్ ఇంగ్లిస్ అవుట్.. టీమిండియాతో సిరీస్‌లో చెలరేగిన యువ ప్లేయర్ జట్టులోకి

ఆస్ట్రేలియా బ్యాకప్ వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్ టీ20 ప్రపంచకప్-2022 టోర్నీకి దూరమయ్యాడు.గోల్ఫ్ ఆడుతూ గాయపడిన అతడు.. గాయం తీవ్రతరం కావడంతో మెగా ఈవెంట్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇంగ్లిస్ స్థానంలో కామెరూన్ గ్రీన్ జట్టులోకి రానున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. ఇటీవలి కాలంలో ఓపెనర్‌గా కామెరూన్ గ్రీన్ ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే.టీమిండియాతో సిరీస్‌లో హిట్‌ముఖ్యంగా భారత పర్యటనలో టీమిండియాతో టీ20 సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. రెండు హాఫ్ సెంచరీలతో మెరిశాడు. మొదటి టీ20లో 30 బంతుల్లోనే 61 పరుగులు చేసి జట్టును గెలిపించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన గ్రీన్.. మూడో మ్యాచ్‌లో 21 బంతుల్లో 52 పరుగులతో సత్తా చాటాడు.ఇక ఇంగ్లండ్‌తో స్వదేశంలో సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్ నుంచి కెప్టెన్ ఆరోన్ ఫించ్ అందుబాటులోకి రావడంతో ఓపెనర్‌గా స్థానం కోల్పోయాడు 23 ఏళ్ల ఈ బౌలింగ్ ఆల్‌రౌండర్.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**